VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డ్ నెం 203 A

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 4 ఫిబ్రవరి 1963 • సోమవారం | సంచిక 297

కంచి ధర్మవరం, పెంగుచూరు జినారస్ పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ

థాగ్లా కనుమనుండి చైనావారి వుపసంహరణ

తేజ్‌పూర్, ఫిబ్రవరి 3

థాగ్లా కనుమతోపాటు నేఫా ప్రాంతాన్నంతటిని జనవరి 20 వ తేదీలోపుగానే ఖాళీచేశారని ఆ ప్రాంత స్పెషల్ కమిష్నర్ శేషు ధృవపరిచాడు.

భారత భూటాన్ సరిహద్దుల యీ కూడలినుండి చైనా సైనికులు వుపసంహరించుకున్నారనీ, అస్సామ్ ప్రాంతంవరకు పౌరపరిపాలన విస్తరించబడిందనీ ఆయన తెలిపాడు.

'పంచాయతీ అధికారాల్ని ఆత్యయకసంఘాలకిచ్చే ఉద్దేశంలేదు'

రాయబారం వెళ్ళిన కమ్యూనిస్టునాయకులకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3

పంచాయతి అధికారాలను అత్యవసర కమిటీలకు ఇవ్వడం ప్రభుత్వ ఉద్దేశ్యంకాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు తనను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తరపున మెమొరాండం ఇచ్చిన ప్రతినిధివర్గానికి తెలియజేశారు. ఆ ప్రతినిధి వర్గంలో శాసనసభ ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి కమలాదేవి, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మక్దూం మొహియుద్దీన్, ప్రదేశ కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, కడియాల గోపాలరావుగార్లున్నారు.

గ్రామీణ స్థాయిలో రక్షణశక్తి, గ్రామ వాలంటీర్ల దళంవిషయంలో కేంద్ర ప్రభుత్వం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మార్పుచేసిందని ఈ మెమొరాండంలో వీరు తెలియజేశారు.

కేంద్రప్రభుత్వం పథకానికి తాము సమర్థించగా పనిచేయుతామనీ, గ్రామీణ స్థాయిలో పంచాయతీకే అధికారాలుండాలని ఈ మెమొరాండంలో తెలియజేశారు. పంచాయతీయే అత్యవసర కమిటీగా వ్యవహరించాలని కూడా ఆ మెమొరాండంలో కోరారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీవారు తమ కార్యకర్తలు లాఠీల్లో వమూలు కావలసిన పన్నుల తిరిగి బకాయిల వసూళ్లలో ప్రభుత్వానికి తోడ్పడాలని ఆదేశించారు.

జరిగిన ఒక చిన్న తగాదాతో ఘర్షణ ప్రారంభమైనదనీ, విద్యార్థుల్లో యింకా సంచలనం తీవ్రంగానే వుందనీ, పరిస్థితిని తమకు పర్యవేక్షణకి అధికారులు కర్యలు తీసుకుంటున్నారనీ అన్నారు.

విద్యార్థుల వివిధవర్గాలలోనూ బాధ్యత గల స్థానాల్లో వుంటూ పలుకుబడి గల్గిన వారు, తోటి విద్యార్థులకు కలుగుతోన్న వారలో ఆత్మవిశ్వాసం పుంజుకుర్కొంటే ఉండుకు, పరిస్థితులను చక్కదిద్దుతూ శాంతి పూనుకోవాలని ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి సంఘాల ప్రతినిధుల హామీ

తి విద్యార్థి సంఘాల అధ్యక్షులు శేజ్రా సంయుక్త ప్రకటన చేస్తూ నిన్నటి దురదృష్టకర ఘటనలకు విద్యార్థులలోని యే ఒక్క వర్గం కాదు బాధ్యులు గారనీ, పంచవ్యవస్థితిగ శక్తులకే యిందుకు బాధ్యత అని వివరించారు.

తీసు, విద్యార్థులంతా పరస్పర సహకారంతోనూ సద్భావంతోను వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ పుణ్యక్షేత్రం సాంప్రదాయాలను నిలబెట్టాలని విజ్ఞప్తిచేశారు.

'63-'64 లో రాష్ట్రాల వ్యవసాయ పథకాలకు 25% హెచ్చు కేటాయింపు

ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

1963 - 64 లో వ్యవసాయశాఖ పథకాలకై ఖర్చు పెట్టడం కోసం రాష్ట్రాలకు కేటాయించబడిన పెట్టుబడిసొమ్ము ఈ యేటి కేటాయింపుమీద 25% అధికంగా ఉండవచ్చని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నేడిక్కడ వెల్లడించారు.

మూడో ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో వ్యవసాయరంగంలో పెట్టుబడి లోటును ఈ అదనపు కేటాయింపు భర్తీ చేయగలదనీ, మానవశక్తి, ఆర్థిక వనరులమధ్య గల అంతరాన్ని కొంతమట్టుకు పూడ్చగలదనీ ఆయన పేర్కొన్నాడు.

వ్యవసాయ వస్తువుల ఎగుమతి సలహా సంఘం సమావేశంలో మాట్లాడుతూ, 1963 - 64 లో రాష్ట్రాలు వ్యవసాయ శాఖకు సంబంధించిన పథకాలు తయారుచేసే సందర్భంగా పాల్గొనడం కోసం, ఆహార, వ్యవసాయశాఖ, సమాజాభివృద్ధి శాఖల ఉన్నతోద్యోగులు, ప్లానింగ్ కమిషన్ ఉద్యోగులతో కూడిన సంయుక్త బృందాలను వివిధ రాష్ట్రాలకు పంపడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

రాష్ట్రాల పథకాలు రాష్ట్ర స్థాయిలో పూర్తిగా తయారైన మీదట, అవి జిల్లాల వారీగా విభాగించబడతాయని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తి నిర్ణయించుకొన్న లక్ష్యంకంటే చాలా తక్కువగా ఉన్నదనీ, ప్రణాళికా లక్ష్యాలను సాధించాలంటే, మిగతా ప్రణాళికా కాలంలో ఈ ఉత్పత్తిని రెట్టింపుచేర సాధించాల్సి వున్నదని ఆయన వక్కాణించాడు.

మూడో ప్రణాళిక విజయవంతం కావాలంగాని, లేదా విఫలం కావడంగాని వ్యవసాయ పథకాలపైనే ఆధారపడి ఉన్నదని ఆయన చెప్పడించారు.

1962-63 లో వ్యవసాయ పథకాల కోసం 1962-63 కంటే 35 శాతం అధికంగా పొట్టు కేటాయించబడటమేకాక, సమాజాభివృద్ధి కార్యక్రమాలకై కేటాయించబడ్డ సొమ్ములో ఎక్కువ భాగం వ్యవసాయశాఖ కార్యక్రమాల కోసం వినియోగింపబడుతోందని ఆయన తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్ చే ఏర్పాటు చేయబడిన వ్యవసాయశాఖ నిపుణుల కమిటీ వ్యవసాయోత్పత్తి లేదు పెరుగుదలను కుంటుబరచిన ప్రతి బంధకాలను కనుగొనే నిమిత్తం నేడు ఐదుగంటలకు పైగా సమావేశం జరిపింది.

వ్యవసాయ రంగంలో సాఫల్యాన్ని ప్రధానంగా అంగీకరిస్తూ, వివిధ దశలలో వ్యవసాయ పథకాలు అమలు జరిగే విషయంలో జరుగుతున్న లోపాలను సరిదిద్దుకొనడంకోసం ప్రయత్నాలు జరగవలసివున్నదని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తి కోసం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాలు చేస్తున్నా, వ్యవసాయోత్పత్తి ప్రాథమికంగా రాష్ట్రప్రభుత్వాల కర్తవ్యమని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది.

సమావేశంలో ప్లానింగ్ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఈ సాఫల్యానికి కారకులెవరో తేలి, నిర్ణయించుకొన్న లక్ష్యం మేరకు వ్యవసాయోత్పత్తిలో అభివృద్ధి జరగనట్లయితే, కారణాలపై దర్యాప్తుచేయాలని, అందుకా పరిస్థితి కొనసాగుపడదని తన అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

వ్యవసాయశాఖ మహాసభలు, సమావేశాల సందర్భంగా వ్యవసాయశాఖ కమిషనర్లపైకి లేక్కలేనన్ని ప్రశ్నలు సంధించడం జరిగిందనీ, ఆ సమయాలలో "ఎలాంటి గొంతలేకుండా అంతా సంక్షిప్తం చేయవలిసిందనీ" చెప్పుకొనటం జరిగిందని ఆయన వ్యాఖ్యానించాడు.

ఇంతకూ వ్యవసాయశాఖ పరిపాలనా వ్యవహారం కర్తవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్వర్తించక పోవడం ప్రధానలోపమని, అంచేత దృష్టిని పెంచాలని ఆయన హెచ్చరించాడు.

కేంద్ర ఆహార, వ్యవసాయశాఖల సహాయ మంత్రి డా॥ రామసుభాగ్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రాలలో వ్యవసాయోత్పత్తి వ్యవహారమంతా అస్తవ్యస్తంగా ఉన్నదని చెప్పినట్లు తెలుస్తోంది.

కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాకులు వ్యవసాయ కార్యక్రమాలు జేబట్టడానికి ఏమంత ఉత్సాహం చూపటంలేదని ఆయన వెల్లడించారు.

ఏదో ఒక రాష్ట్రాన్ని తీసుకొని, ఈ నిష్ఫలత్వానికి వాస్తవ కారణాలేమిటో కనుగొనగలిగినట్లయితే, పాటినిబట్టి అన్ని రాష్ట్రాలలోనూ ఒక ఒక పద్ధతిలో ఆ లోపాలను సవరించుకోవచ్చునని ఆయన సూచించారు.

విదేశాలనుంచి ఎరువులను దిగుమతి చేసుకొనడంకోసం విదేశీ మారకద్రవ్యం ఎక్కువగా కేటాయించాలని ఆయన కోరారు.

పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఆశోక్ మెహతా మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో సాఫల్యానికి వివిధదశలలో సమన్వయం లోపించడం ఒక కారణమన్నారు.

కేంద్ర సహకారశాఖ మాజీ కమిషనర్ శ్రీ ఆర్. కె. పాటిల్ ప్రసంగిస్తూ, పంచాయితీరాజ్ పాత్రను వివరించారు. పంచాయితీరాజ్ సమాజాభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించడానికి బదులు పరిపాలన సాగించడం మొదలెట్టిందని ఆయన పేర్కొన్నాడు.

వ్యవసాయరంగంలో సాఫల్యతకు కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యతయని సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ యస్. కె. డే వివరించారు. గ్రామసేవకుల (విలేజ్ లెవెల్ వర్కర్లు) కేవలం వ్యవసాయవిషయాలపైనే కృషి చేయాలని జాతీయాభివృద్ధి సమితి నిర్ణయించి, తదనుగుణంగా రాష్ట్రాలకు ఆదేశాలు పంపినా, ఈ విషయంలో రాష్ట్రాలు ఈనాటికీ ఎలాంటి చర్యా తీసుకోలేదని తెలియజేశారు.

"కెనడా అమెరికాసరిహద్దులోపలిదేశం కాదు"
— డీఫెన్ బేకర్ ప్రకటన

"అట్లాంటిక్ కూటమిలో కీచులాట"

బ్రస్సెల్స్ సంప్రతింపుల విఫలంపై ఇజ్వెస్తియా

మాస్కో, ఫిబ్రవరి 3

"అట్లాంటిక్ కూటమిలో కీచులాట" అనే శీర్షికక్రింద సోవియట్ ప్రభుత్వ వార్తా పత్రిక ఇజ్వెస్తియాలో పదివ్యాసాలు, మూడు కార్టూనులు బ్రస్సెల్స్ సంప్రతింపుల విఫలంపై నేటి పాయంకాలం ప్రచురింపబడినవి.

"పెద్ద పెట్టుబడిదారీ దేశాల మధ్య వైరుధ్యాలు ఎప్పుడూ ఉంటూనే ఉన్నాయి. ఇంతకుముందు ఎప్పుడూ లేనంతగా ఈ వైరుధ్యాల తీవ్రత గత కొద్ది రోజులలో స్పష్టంగా బహిర్గతమయినది."

"కందిరీగల తుట్టె తలక్రిందులయినట్టుగా పశ్చిమ యూరోపు దేశాల పరిస్థితి ఉంది. పరస్పర మూడణలతోను, సణుగుడు బెదరింపులతోను తీవ్రబాధలతోను కుములుతుంటోంది, ఝుంకారం చేస్తోన్న ధ్వనితో వాయువు నిండుతుంది" అని ఇజ్వెస్తియా విదేశీవ్యవహారాల నిపుణుడు మాట్ లేవ్ వ్రాశాడు.

"కందిరీగల తుట్టలోకి పుల్లలుత్రోసినవాడు, గందరగోళం సృష్టించినవాడు ఒకే ఒక వ్యక్తి - డీగోల్ - ఈ గందరగోళంలో స్థితిలేనిగా ఉన్నవ్యక్తి.

ఈ చులాటనుండి దూరంగా ఉండి, పెసోలినిక్ టోపీ మినహా అన్నీ కలిగి ఉండి ప్రశాంతంగా ఉన్నాడు."

స్వార్థం కంటే స్వదేశం ముఖ్యం బంగారం బాండ్లలో మదుపు పెట్టండి

వాణిజ్యరంగంలో బ్రిటన్ యుద్ధం ప్రకటించవచ్చు

వాషింగ్టన్ పక్షపత్రిక వెల్లడి

లండన్, ఫిబ్రవరి 3

"ప్రపంచ వ్యాపితంగా వాణిజ్యరంగంలో బ్రిటన్ యుద్ధం ప్రకటించవచ్చు" అని ఒక వాషింగ్టన్ పక్షపత్రిక వార్తాపత్రిక నేడు తెలియజేసింది.

మొట్టమొదట నష్టపడేది కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు దేశాలని ఆ పత్రిక తెలియజేసింది.

"ఆర్థిక విధానాన్ని దర్శించేందుకు కామన్‌వెల్త్ వాణిజ్యమంత్రులు లండన్‌కు వచ్చినప్పుడు మాక్మిలన్ ఈ ప్రకటన చేయవచ్చు."

అమెరికా, బ్రిటన్‌లపై మాస్కో రేడియో విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 3

అణ్వాయుధ పరీక్షల నిషేధంమీద వాషింగ్‌టన్‌లో మూడు దేశాల సంభాషణలు ముగిసుటానికి, అణ్వాయుధ పరీక్షలను నిషేధించాలని అమెరికా బ్రిటన్ దేశాలు కోరక పోవటమేనని మాస్కో రేడియో నిన్న తెలిపింది.

న్యూయార్కుకు హెర్టర్ తిరిగి రాక

న్యూయార్కు, ఫిబ్రవరి 3

కెనడా, బ్రస్సెల్స్, పారిస్, లండన్‌లలో అధికారులతో సమావేశమయిన తరువాత కెన్నెడీ దూత శ్రీ క్రిస్టియన్ హెర్టర్ నిన్న న్యూయార్కు తిరిగి వచ్చాడు.

నేటిరాత్రి ఈ నిర్ణయాన్ని తెలియజేశారు.

ఉపాధ్యక్షుని ప్రకటన

ఫ్రాన్సు విధానం మారనట్టయితే ఉమ్మడి మార్కెటు అంతమయినట్టేనని ఉమ్మడి మార్కెటు ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు మాన్‌హోల్ట్ నేడిక్కడ అన్నాడు.

ఉమ్మడి మార్కెటు మంత్రివర్గస్థాయి సమావేశం

గైరుహాజరుకు హాలెండు నిర్ణయం

హేగ్, ఫిబ్రవరి 3

ఫిబ్రవరిలో జరుగనున్న ఉమ్మడి మార్కెట్ మంత్రివర్గ స్థాయిలో సమావేశాలు వాయిదాపడే తే బాగుంటుందని హెడర్ లాండ్స్ ప్రభుత్వం అభిప్రాయపడుతుందని విదేశాంగ మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడన్నారు.

"ఎందుచేతనంటే నూతన పరిస్థితి దృష్ట్యా లాభనష్టాల బేరీజు చేసుకోవలసి రావటం ఈ సమయం తోడ్పడుతుందని హెడర్ లాండ్సు ప్రభుత్వం భావిస్తోంది"

హాలెండు నిర్ణయం

బ్రిటన్ సభ్యత్వాన్ని ఫ్రాన్సు నిరాకరించినందుకు ఈ నెల లో ఉమ్మడి మార్కెటు మంత్రివర్గ స్థాయిలో జరిగే సమావేశానికి గైరుహాజరవటానికి హాలెండు నిర్ణయించింది.

ఉమ్మడిమార్కెట్ కార్యవర్గాలవారు సమావేశాలు వాయిదాపడటమే చైనా వైఖరి అని, అదే కొనసాగుతున్నదని ఆయన తెలియజేశారు.

భారత - చైనా ప్రధానుల మధ్య జరిగిన ఒక చిన్న తగాదాతో ఘర్షణ ప్రారంభమైనదనీ, విద్యార్థుల్లో యింకా సంచలనం తీవ్రంగానే వుందనీ, పరిస్థితిని తమకు పర్యవేక్షణకి అధికారులు కర్యలు తీసుకుంటున్నారనీ అన్నారు.

విద్యార్థుల వివిధవర్గాలలోనూ బాధ్యత గల స్థానాల్లో వుంటూ పలుకుబడి గల్గిన వారు, తోటి విద్యార్థులకు కలుగుతోన్న వారలో ఆత్మవిశ్వాసం పుంజుకొంటే ఉండుకు, పరిస్థితులను చక్కదిద్దుతూ శాంతి పూనుకోవాలని ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి సంఘాల ప్రతినిధుల హామీ

తి విద్యార్థి సంఘాల అధ్యక్షులు శేజ్రా సంయుక్త ప్రకటన చేస్తూ నిన్నటి దురదృష్టకర ఘటనలకు విద్యార్థులలోని యే ఒక్క వర్గం కాదు బాధ్యులు గారనీ, పంచవ్యవస్థితిగ శక్తులకే యిందుకు బాధ్యత అని వివరించారు.

తీసు, విద్యార్థులంతా పరస్పర సహకారంతోనూ సద్భావంతోను వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ పుణ్యక్షేత్రం సాంప్రదాయాలను నిలబెట్టాలని విజ్ఞప్తిచేశారు.

ఉస్మానియాలో విద్యార్థుల అరెస్టులు

హైదరాబాద్, ఫిబ్రవరి 3

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన కలభా సందర్భంలో యింతవరకు 7 గురిని పోలీసులు అరెస్టుచేశారనీ, వారిని ఒక్కొక్కరిని కెయ్యిరూపాయల ఫరాయతుపై తమపరి విడుదలచేశారనీ నేడు తెలియజేయబడింది.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

ఈ పరిస్థితులను పురస్కరించుకొని విశ్వవిద్యాలయఉపాధ్యక్షులు శ్రీ డి.ఎస్. రెడ్డి యీరోజు సాయంత్రం ఒక ప్రకటన చేస్తూ నిన్న రెండుపక్షాలవిద్యార్థులమధ్య

మాస్కోకు తిరిగివెడుతూ పాలంవిమానాశ్రయంలో మేజర్ నికొలయేవ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

ఇండోనేషియాలో తన సాహస యాత్రను ముగించుకొని మాస్కోకు తిరిగి వెడుతూ, సోవియట్ అంతరిక్ష యాత్రికుడు మేజర్ ఆండ్రియన్ నికొలయేవ్ నేటి ఉదయం పాలం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు.

విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇండోనేషియాకు తన శాంతి, సుస్థిరతా యాత్ర సఫలీకృతమైందని మేజర్ నికొలయేవ్ పేర్కొన్నారు.

ఇండోనేషియాలో తనకు ప్రగాఢ స్నేహపూర్వక ఆహ్వానం లభించిందనీ, ఇండోనేషియా అధ్యక్షుడు డా. సుకార్నో తనకు "ఇండోనేషియా తారా" అనే ఇండోనేషియా అత్యున్నత సైనిక నియమ ప్రదానం చేశారని ఆయన తెలియజేశారు.

భారత ప్రజలకు మేజర్ నికొలయేవ్ తన శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 3

భూగర్భ అణ్వస్త్ర పరీక్షలను జరపడానికి అమెరికా తిరిగి ప్రయత్నాలను ప్రారంభించనున్నదని అమెరికా విదేశాంగశాఖా మంత్రి డీకిరస్క్ ప్రకటించాడు. సోవియట్‌తో జరిపిన అణ్వస్త్ర పరీక్షల నిషేధ సంప్రతింపులవల్ల ఎటువంటి ఫలితం కలగనందున తిరిగి జరపటానికి నిర్ణయించామని ఆయనఅన్నారు.

వనమూలికనుండి గుండె జబ్బుకు కొత్త ఔషధం

అఖిల భారత వైద్యశాస్త్ర సంస్థ ఘనవిజయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థవారు రక్తనాళాలు గడ్డకట్టుకు పోయే జబ్బుకు విరుగుడుగా ఒక ఔషధాన్ని, దేశీయమైన ఒక వనమూలిక నుంచి తీసి జబ్బుకు ఉపశమనం కలగజేసే ఒక మాత్రను కనిపెట్టారు. అప్పుడే ఈ ఔషధాలపై హక్కులు కొనుగోలుకు దరఖాస్తులు వచ్చాయి.

ఈ ఔషధాలను కనిపెట్టిన శాస్త్రజ్ఞులు ప్రతికా విలేకరులతో మాట్లాడుతూ, గుండెజబ్బుకు కనిపెట్టబడినతన ఔషధం ప్రస్తుతం వాడుకలోవున్న ఔషధాలకంటే బాగా పనిచేయడమేకాక, చౌకగా కూడా లభిస్తుందని తెలియజేశారు. దీనితోపాటు హృదయ రక్తపు పోటుకు కూడా ఒక ఔషధం కనుగొనబడిందనీ, ఈ రెండింటిలో దేశీయ ఔషధాలు వనమూలికల నుంచి మరింత ఎక్కువ సమర్థవంతంగా జబ్బులను నయం చేయగల ఔషధాలను తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని వారు చెప్పారు.

ఈ సంస్థలో ఇంకా గుండె జబ్బులకు కారణం కనుగొనడంతో పాటు, బ్రెసోమా, స్వేదనాళాలకు సంబంధించిన జబ్బులకు కూడా కారణాలు పరిశోధించబడుతున్నాయని వారుచెప్పారు.

ఈసంస్థ అధ్యయనవైద్యశాస్త్రంలో వివిధ శాఖలలో ప్రథమంగా ఉత్తీర్ణులైన 77 మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్లు, యం. బి. బి. యస్. కోర్సునుపూర్తిచేసిన మరో 76 మంది ఇతర విద్యార్థులు లేపు ఇక్కడ అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థ ఆవరణలో జరగనున్న మొదటి స్నాతకోత్సవంలో తమ తమ పట్టాలు స్వీకరిస్తారు. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారు.

ఈ సంస్థ 1956 లో పార్లమెంటు చట్టంతో ఏర్పాటు చేయబడింది. యూనివర్సిటీకున్న అధికారాలన్నీ దీనికి ఉన్నాయి. దేశంలో వున్న వైద్యకళాశాలల కవసరమైన ఉపాధ్యాయులను తయారు చేయటం, వైద్యశాస్త్ర పరిశోధనలు ఈ సంస్థ ప్రధానోద్దేశం.

ఒరిస్సాలో కమ్యూనిస్టు ప్రముఖుల విడుదల

భువనేశ్వర్, ఫిబ్రవరి 1

ఒరిస్సా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గుమదరణ్ పట్నాయక్ మరియు అయిదుగురు కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులిచ్చింది.

విడుదల అయిన వారిలో, కేంద్ర కమ్యూనిస్టు కార్యవర్గ సమితి సభ్యుడు శ్రీ రామకృష్ణపాణి, రాష్ట్ర సభ్యులు శ్రీ లక్ష్మణ్ మహాపాత్ర, శ్రీ నందకిశోర్ పట్నాయక్, శ్రీ బ్రజకిశోర్ పట్నాయక్, శ్రీ కేశవదాస్ గార్లు ఉన్నారు.

తప్పక చదవండి! చదివించండి!!

ఆరు సారా కథలు	రాచకొండ విశ్వనాథశాస్త్రి	1.00
ఆరు 'సారో' కథలు	"	1-50
నిజం (నాటకం)	"	2.00
ప్రజలమనిషి (నవల)	వట్టికోట ఆళ్వారుస్వామి	3-00
తొలి పుజిలి "	అరివిష్ణు	1.50

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం

మాచవరం (P.O) : : విజయవాడ - 4

చైనా వైఖరిలో మార్పులేదు

నిన్నటి చౌ ఎన్-లై లేఖపై భారత విదేశాంగ శాఖ అధికారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా వైఖరిలో మార్పులేదని విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి నేడు పత్రికలవారికి తెలియజేశారు.

నిన్న ఇండోనేషియా విదేశాంగ మంత్రికి చైనాప్రభుత్వం పంపిన లేఖలో ఇదివరకటికంటే ఎటువంటిమార్పు లేదని అన్నారు.

చైనా ప్రధాని చౌ ఎన్-లై నుండి మహమ్మద్ యోనుకు వచ్చిన లేఖ గురించి ప్రశ్నించగా, భారత ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని బట్టి చైనా వైఖరిలో కొలంబో ప్రతిపాదనలయెడ ఎటువంటి మార్పులేదని అన్నారు.

మొత్తంగా కొలంబో ప్రతిపాదనలను ఆమోదించకపోవటమే చైనా వైఖరి అని, అదే కొనసాగుతున్నదని ఆయన తెలియజేశారు.

భారత - చైనా ప్రధానుల మధ్య జరిగిన ప్రభుత్వం కొలంబోలో సమావేశం ఏర్పాటుచేసే విషయాన్ని గురించి ప్రశ్నించగా అటువంటి ప్రయత్నం జరుగుతున్నట్లు తమకు తెలియదన్నారు.

భారత వైఖరిని వివరిస్తూ ప్రస్తుతం ఉభయదేశాల ప్రధానులసమావేశం జరిగే సమస్య ప్రస్తుతానికి లేదని, ముందు చైనా కొలంబో ప్రతిపాదనలను ఆమోదిస్తే, అధికార్ల సమావేశం మాత్రమే జరుగుతుందని తెలియజేశారు.

బందరు, వరంగల్లు, ఒంగోలు స్వర్ణకారుల ప్రదర్శనలు

18 క్యారెట్ల బంగారపు వస్తు నిర్మాణాన్ని అనుమతించాలని పలుచోట్ల తీర్మానాలు

బందరు, ఫిబ్రవరి 2

బందరు పట్టణంలో 600 మంది స్వర్ణకారులు తమకు పనులు కల్పించాలని జనవరి 27న పూరేగింపు జరిపారు.

పూరేగింపు అనంతరం స్వర్ణకారులంతా జిల్లా కలెక్టరు దగ్గరకు వెళ్ళి తమ కష్టాలు విన్నవించు కొన్నారు. తర్వాత పట్టాభి మార్కెట్‌లో బహిరంగ సభ జరిగింది. బహిరంగ సభలో శ్రీ నిరంజనరావుబాయుడు, నాగేశ్వరరావు వగైరాలు స్వర్ణకారుల కష్టాలను వివరించారు.

నిరుద్యోగులయిన స్వర్ణకారులకు ఆర్. టి. సి. లో గాని స్థానిక పైంటింగ్ కంపెనీలో గాని పనులు కల్పించాలనీ, పనులు కల్పించేలోగా నిరుద్యోగ భృతిగా ప్రభుత్వం సహాయం చెయ్యాలనీ కోరుతూ తీర్మానించారు. (వి. వి.)

వరంగల్ స్వర్ణకారుల ఊరేగింపు

వరంగల్ జిల్లా విశ్వకర్మ సంఘంవారు జనవరి 25 న పూరేగింపు జరిపి తమ యిబ్బందులను అధికారులకు తెలుపుకొన్నారు.

వారు ఉదయం సమావేశమై, సంఘాధ్యక్షులు శ్రీ అప్పాయి రామచంద్రయ్య వాదరిగారి నాయకత్వమున బయలుదేరి సెంట్రల్ ఏ స్కూలు గూడెంటు, శ్రీ ఇటికాల మధుసూదనరావు (ఎం పి); జిల్లా కలెక్టర్లకు మెమోరాండములు యిచ్చారు.

ఒంగోలులో నిధి సేకరణ

ఒంగోలు స్వర్ణకారులకు విద్యుం పంచి యిన్సూరెన్సుగాను స్థానికంగా రు. 500 ల వరకు పనులయ్యాయి.

పనివారు సుమారు 500 మంది ఇటీవల ఊరేగింపుగా వెళ్ళి స్థానిక కాపు సభ్యులు శ్రీ వి. వి. ఎల్. నారాయణరావుగారికి శ్రీ కొండా వారపరెడ్డిగారికి తమ యిబ్బందులపై విజ్ఞప్తు లిచ్చుకొన్నారు.

సర్వాపురం

పశ్చిమ గోదావరిజిల్లా సర్వాపురం కాలాలో గ్రామీణ ఊళ్ళ స్వర్ణకారులు సుమారు 600మంది ఇటీవల ఊరేగింపుగా బయలుదేరి కలక్టరు ఆఫీసు వద్దకు వెళ్ళారు.

ఆనాటి రాత్రి శ్రీ యండూరి వెంకట నారాయణరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. మునిసిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ బొంగాడ వెంకట్రాజు గుప్త, ఆంధ్రప్రదేశ్ సోషలిస్టుపార్టీ వైర్ మన్ జాన జాగేశ్వర్రావు, స్థానిక 'పర సమాజ్' ఎడిటరు శ్రీఅడబాల వీరాస్వామి రాజా గారలు బంగారు కంట్రోలు నిబంధనల వలన నిరుద్యోగులైన స్వర్ణకారుల కష్టములు గురించి ఉపన్యసించారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు తగు వృత్తులు కల్పించాలని, కాస్కాలికంగా కొంత ధన సహాయం చేయాలని తీర్మానించారు.

మార్టేరు

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా పెనుగొండ, మార్టేరు గ్రామ స్వర్ణకారులు సమావేశమై ఈ మధ్య కేంద్రప్రభుత్వ బంగారు నిబంధనలను దర్శించారు. మార్టేరు సమావేశమునకు శ్రీ చే కారకంగారు, పెనుగొండ సమావేశానికి శ్రీ కొండపల్లి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు.

14 కారట్ల బంగారమునకు మారుగా 18 కారట్లు బంగారమును వస్తువులు చేసుకొనుటకు అనుమతి యివ్వాలని కోరారు.

మార్టేరు సంఘమునకు శ్రీ చే కారకంగారు అధ్యక్షులుగానూ, కొండాడ అప్పారావుగారు కార్యదర్శిగానూ ఎన్నుకొనబడ్డారు. పెనుగొండ సంఘమునకు శ్రీ కొండపల్లి సత్యనారాయణగారు అధ్యక్షులుగానూ, కాపాలా వీరాచార్యులు కార్యదర్శిగానూ ఎన్నుకొనబడ్డారు.

ఏలూరు

ఏలూరు పట్టణ బంగారు వెండి పనివారు విశ్వబ్రాహ్మణ భర్త సభలో శ్రీకిడియం చిన్నబ్బాయిగారిఅధ్యక్షతన ఇటీవల సమావేశమై స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యపై చర్చించారు. శ్రీ గోకా నరసింహారావు, శ్రీ ఎస్. కె. పి. భట్టాచార్య (శ్రీ ఎస్. సామశేఖర్ గాన్లమాట్లాడారు.

అనంతరం ఏలూరు పట్టణ బంగారు, వెండి పనివారి సంఘమునకు శ్రీ సాతవల్లి సోమశేఖరంగారు అధ్యక్షులుగా ఒక కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

కర్నూలు

జనవరి 28 వ తేదీన కర్నూలు పట్టణంలోని ఇస్కాన్ల సత్రంలో కాలుగు వందలమంది స్వర్ణకారులు సమావేశమై బంగారు కంట్రోలు నిబంధనలను సడలించాలని కోరారు. మరుసాడు 800 మంది పూరేగింపు జరిపి, నగరంలోవున్న రాష్ట్రప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డికి తమ ఇబ్బందులను తెలుపుతూ మెమోరాండం ఇచ్చారు.

"ఆల్విన్ కార్మికులకు బోనసు ఇవ్వాలి"

మంత్రివద్దకు యూనియన్ రాయబారం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఆల్విన్ ఫ్యాక్టరీ వుద్యోగులయూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ అమరేందర్ రాంగారలు రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి గారిని కలుసుకొని, 1960-61 సంవత్సరాల బోనసు చెల్లింపు విషయంలో యజమానులతో వచ్చిన వివాదంలో జోక్యం కల్పించుకొని పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. త్రైపాక్షిక పారిశ్రామిక శాంతి తీర్మానం దృష్ట్యా కూడా, ప్రభుత్వం తక్షణమే జోక్యం కల్పించుకోవలసివుందని వారు మంత్రికి చెప్పారు.

మంత్రి వారిజ్ఞాపనను సావధానంగా విని యీ వివాదాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి పూనుకుంటామని హామీ యిచ్చారు.

జనవరి 29 వ తేదీన ఆల్విన్ కార్మికులు తమ యూనియన్ నాయకత్వాన మంత్రిగారి నివాసభవనముండు పెద్ద పెట్టున ప్రదర్శనను జరిపారు. వారుకు మంత్రిగారు అందుబాటులోలేని కారణంగా కార్మిక ప్రతినిధులు వారిని ఈరోజు ప్రత్యేకించి కలుసుకొని ఒక వివరమైన మెమోరాండంను సమర్పించారు.

1961-62సంవత్సర కాలంలోకంటే రు. 28,87,580 ల లాభాలు తీసికొనని అన్నారు. కాబట్టి మూసాల బోనసును కార్మికులు కోరుతున్నారు. 1960-61 సంవత్సరంలో పరె, పాత నష్టాలను పూడ్చుకొనే సమస్య గూడా లేదనీ, గతంలో 1957-58 సంవత్సరంలో 437866 లాభం వచ్చినప్పటికీ ట్రిబ్యునల్ కార్మికులకు రెండున్నర మాసాల బోనసు మంజూరు చేసిన విషయాన్ని విరువుదహరించుతున్నారు.

1955-56 సంవత్సరపు వుత్పత్తిస్థాయికంటే ప్రస్తుత సంవత్సరంలో వుత్పత్తి 611 శాతం హెచ్చినప్పట్నుంచీ కూడా తమ కోర్కె సబబైనదేనని వారు వాదించారు. అయితే, కంపెనీలాభాల పెరుగుదలతోబాటు కార్మికుల జీతభత్యాలు చెల్లింపు మెరుగు క్రమంగా తగ్గుతూ వస్తున్నదని, ఇంజనీరింగ్ పరిశ్రమలో భారతదేశంలో యెక్కడా గూడా యింత తక్కువ జీతాలులేవని వారు వాదించారు.

జాతీయ అత్యవసర పరిస్థితుల దృష్టితో కార్మికుల న్యాయమైన బాకీ బోనసు కోర్కెను త్రోసివేయరాదనీ, కార్మిక మంత్రి స్వయంగా పరిష్కర్తగా పూనుకొని యీ వివాదాన్ని పరిష్కరించినా తమకు సంతృప్తేనని యూనియన్ వారు తమ విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు భారతదేశం నిరసన

రావల్పిండి నిర్ణయాలను ఉల్లంఘించినందుకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై భారత - పాకిస్తాన్ దేశాల ప్రతినిధులు రావల్పిండి సంభాషణల అనంతరం చేసిన ప్రకటనకు విరుద్ధంగా పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి యస్. కె. దాల్మీ తన పశ్చిమ దేశాల పర్యటనలో ప్రతిధించారని భారతప్రభుత్వం నేడు పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేసింది.

షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలంటూ స్టాక్‌హోమ్‌లో దాల్మీ చేసిన ప్రసంగం భారత దేశ అంతరంగిక వ్యవహారాలలో పాకిస్తాన్ జోక్యం కలుగజేసుకోవటమేనని పేర్కొన్నది. వందలాది రాజకీయ నాయకులను పాకిస్తాన్ ప్రభుత్వం విచారణ రహితంగా అరెస్టు చేసిన సంగతిని ఈ సందర్భంలో జ్ఞాపకం చేయాల్సి ఉంటుందని విదేశాంగ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఏప్రిల్ మాసాదవసరాని జరిగే సంభాషణలలో భారతదేశం పాల్గొంటుందని ఆయన తెలియజేశారు.

యూనిస్ పర్యటనలో పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి ధోరణిని ప్రస్తావించి రావల్పిండిలో ఒక నిర్ణయం చేయటం జరిగిందని, దానికి ఉభయులు బద్ధులై ఉండవలసిన అవసరం ఉన్నదని, కాని పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి ధోరణి అందుకు విరుద్ధంగా వున్నదని అన్నారు.

జనవరి 26 వ తేదీన స్టాక్‌హోమ్‌లో ప్రసంగిస్తూ షేక్ అబ్దుల్లాను విడుదల చేసినట్లయితే సంభాషణలకు తగుదాతావరణం ఏర్పడుతుందని ఆయన అన్నారని అలా అనటం భారత అంతరంగిక విషయాలలో జోక్యం కలుగజేసుకోవటమేనని ఆ ప్రతినిధి తెలియజేశారు.

షేక్ అబ్దుల్లా న్యాయస్థానంలో బహిరంగ నా విచారించి బద్ధారనీ అతిక్రమణ స్థానానికి సంబంధించిన విషయం అని, అబ్దుల్లాకు న్యాయవాది నియమించుటకు కక్షిదారుకున్నదని పేర్కొన్నారు. కాని పాకిస్తాన్ ప్రభుత్వం విచారణ లేకుండా కొన్ని తరాలనుండిని బంధించి ఉంచింది అని అటువంటి పాకిస్తాన్ భారత దేశానికి ఈ విషయంలో హితబోధ చేయవలసిన అవసరం లేదని అన్నారు.

బాలల ఆహారంలో పోషకపదార్థాల కొరత

శిశు వైద్యుల సభలో చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2

ఇక్కడ సమావేశమౌతున్న శిశు వైద్య మహాసభలో బాలల ఆరోగ్యానికి సంబంధించిన వివిధ విషయాలను ప్రతినిధులు చర్చిస్తున్నారు.

భారతదేశంలో శిశువుల జనన శాతం లోపే వారి బరువు చాలా తక్కువగా వుంటున్నదని, గర్భవతిగా వున్న దశలో తల్లికి తగు బలకర ఆహారం లభించకపోవడమే యిందుకు ప్రధాన కారణమని, కడుపు బిడ్డలు కల్పనమూ యిందుకు కారణమని డాక్టర్ ఎ. కాసం తమ పరిశీలనలో తెలిపారు.

పెలలు నిండకముందే జన్మించుకున్న ఎడ్డల విషయంలోనే అత్యధిక శిశువులు నాలు సంఖ్య వుంటున్నట్లు డా. వి. వి. అభవాలే అభిప్రాయపడారు.

డాక్టర్ ఆర్. కె. చంద్ర బాలల చర్మవ్యాధుల గురించి, శ్రీయుతులు: టి. దత్తా, కె. సి. నమ్మూకా గారలు కామెర్లగురించి తమ పరిశీలనను వివరించారు.

ఈ సభకు హాజరవుతున్న విదేశీ అతిథి డాక్టర్ మెక్‌కే బాలలలో రక్తహీనత గురించి, సోవియట్ వైద్య నిపుణులు కొందరు బాలల లివర్ వ్యాధుల గురించి ప్రసంగాలు చేశారు.

శిశు చికిత్సకు సంబంధించిన వివిధ విషయాలపై జరిపిన చర్చలు జరిపిన తరువాత పలువురు ప్రతినిధులు బాలలలో మాంసకృత్తులు తగినంత గానుండే ఆహారంలోరత అనే వ్యాధులకు మూలకారణమని తెలియజేశారు.

1962 మొదటి అర్ధ భాగంలో గని ప్రమాదాలలో 186 మంది మృతి

ధన్‌బాద్, ఫిబ్రవరి 2

గతసంవత్సరము జనవరి, ఆగస్టు నెలల మధ్య కాలంలో గని ప్రమాదాలవల్ల 183 మంది మరణించారు. 61 మంది తీవ్రంగా గాయపడ్డారు.

1961 సంవత్సరము ఇదేకాలంలో 261 మంది చనిపోయారు. 86 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం నేను అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

1962 సంవత్సరంలో ఆగస్టు మాసం వరకు గల కాలంలో 150 ప్రమాదాలు జరగ్గా 1961 సంవత్సరంలో ఇదే కాలంలో 222 ప్రమాదాలు సంభవించాయి.

1962 ఆగస్టు మాసంవరకు 2169 పెద్ద ప్రమాదాలు జరిగాయి. 2136 మంది బాటికి గురయి చనిపోయారు.

వివిధ దేశాల వాణిజ్య సంబంధాలు

వచ్చే ప్రపంచవాణిజ్య సభలో చర్చించాలని రష్యా ప్రతినిధి

న్యూయార్క్, ఫిబ్రవరి 2

కమ్యూనిస్టు ప్రపంచానికీ, పాశ్చాత్య దేశాలకూ, అభివృద్ధి పొందిన దేశాలకూ మధ్యగల వాణిజ్య సంబంధాలనుగురించి వచ్చే సంవత్సరంప్రపంచ వాణిజ్యసభలో చర్చించాలని నిన్న సోవియట్ యూనియన్ గట్టిగా వాదించింది.

యూరపు ఉమ్మడి మార్కెట్టులో బ్రిటను చేసిన ప్రయత్న విఫలమైన ఘటనను, సోవియట్ యూనియన్ కన్వీడన్ నూనెగొట్టాలు ఎగుమతి చేయకుండా ఒత్తిడి తెచ్చిన ఘటనను, సోవియట్ ప్రతినిధి జార్జి అర్కాడేవ్ ఉదహరించారు. ఈ సమస్యలు అంతర్జాతీయ సమావేశ పరిధికి చెందనవని ఆయనన్నారు.

ప్రపంచ వాణిజ్యసభ ఏర్పాటుకు విరామ తీర్మానం 80 దేశాలతో ఒక సమ్మేళన సంఘం ఏర్పరుపబడింది. ఆ సమ్మేళన సంఘం, సభకు ఒక ముసాయిదా కార్యక్రమాన్ని రూపొందించడంలో సోవియట్ ప్రతినిధులూ పాశ్చాత్య దేశాల ప్రతినిధు దృక్పథాలూ ఘర్షణ జరిగింది.

ఈ సమ్మేళన సంఘపు వర్కింగు గ్రూపు ఒక ముసాయిదా కార్యక్రమాన్ని తయారు చేసింది. ఒకేస్థాయి, అభివృద్ధి కలిగిన దేశాలమధ్యనూ, విభిన్న స్థాయిలు కలిగిన దేశాలమధ్యనూ, విభిన్న ఆర్థిక, సామాజిక వ్యవస్థలు గల్గిన దేశాల మధ్యనూ గల వాణిజ్య సమస్యలు, ఆ కార్యక్రమంలో చోటుబడ్డాయి.

"అభివృద్ధి పొందుతున్న" దేశాల వాణిజ్య సమస్యల మేరకే చర్చ జరుగుతుందన్న సరళనను అమెరికా సమర్థించింది.

సాధారణ ప్రపంచ వాణిజ్యంనుండి పాశ్చాత్యదేశ వాణిజ్యాన్ని, అభివృద్ధి పొందిన దేశాల మధ్య వాణిజ్యాన్ని వేరుచేయరాదని సోవియట్ ప్రతినిధి ఆర్కాడేవ్ వాదించారు.

అమెరికా ప్రతినిధి, ఇనయ్యాథ్రాంగ్ మాట్లాడుతూ, ఉమ్మడి మార్కెట్టుతో తన దేశ వాణిజ్య సంబంధాలలోని "ద్వితీయ సమస్యలు" ప్రపంచ వాణిజ్య సమావేశంలో చర్చించాలన్న అభిప్రాయంతో ఏకీభవించనన్నారు.

వర్కింగు గ్రూపుతయారుచేసిన ముసాయిదా కార్యక్రమాన్ని ఈ సమ్మేళన సంఘం ఆమోదించింది. దాని క్రింద ఈ మధ్యనే తీర్చింది:

"అభివృద్ధి పొందుతున్న దేశాల ఆర్థికాభివృద్ధికై అంతిమ ప్రాధాన్యతనివ్వడం ఈ సమస్యలను చర్చించాలి."

సిద్ధాంత విభేదాలలో చైనాకు వియత్‌నాం మద్దతు

సైగాన్, ఫిబ్రవరి 2

మాస్కో, పెకింగ్‌లమధ్య ఏర్పడిన సిద్ధాంత విభేదాలలో ఉత్తర వియత్‌నామ్ పెకింగ్‌ను పూర్తిగా బలపరచింది. "అణ్యాయుధ దంతాలు ఎంత శక్తివంతమైనప్పటికీ సామ్రాజ్యవాదాన్ని, దాని సర్వనాశనంనుండి విభేదంగానూ కాపాడలేవు" అని హనోయ్ రేడియో ప్రసారం చేసింది.

సామ్రాజ్యవాదులు కాగితం బొమ్మలులనిమానో సిటుంగ్ అందరాను విమర్శించేవారు "హాస్యదృష్టికలవారు, పిరికిపందలని" 18 వేల ఆత్మకాలంగల ఒక వ్యాసాన్ని హనోయ్ రేడియో ప్రసారం చేసింది.

ప్రస్తుతం సోవియట్ యూనియన్, చైనాలమధ్య ఏర్పడిన సిద్ధాంత విభేదాలలో ఇంతవరకు ఎన్నడూలేని విధంగా నిశితంగా ఈ వ్యాసం వ్రాయబడిందని పరిశీలకులు అంటున్నారు.

కొలంబో దేశాలు తమ ప్రయత్నాన్ని కొనసాగిస్తాయి

సిహనౌక్ ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 2

కొలంబోలో సమావేశమయిన ఆరు తటస్థ దేశాలు, చైనా-భారత సరిహద్దు వివాదాన్ని పరిష్కరించటం కోసం తమ ప్రయత్నాన్ని కొనసాగిస్తాయని కాంబోడియా అధిపతి సిహనౌక్ నేడు ప్రకటించారు.

కాంబోడియా కూడా ఇటువంటి సరిహద్దు తగాదాలలో ఇరుక్కుని ఉన్నదని, అందువల్ల తమ విషయాన్ని కాముపూర్తిగా అర్థం చేసుకోగల్గింది అని అన్నారు. ఇది చాలా క్లిష్టమైన సమస్య. పరిష్కారానికి చాలా కాలంపడుతుంది అన్నారు.

మధ్యాహ్నానంతరం హిందూస్థాన్ మెషిన్ టూల్సు ఫ్యాక్టరీ, లాల్‌బాగ్ మొదలగు వాటిని సందర్శించారు. బెంగుళూరులో ఈయనకు సన్మానం ఏర్పాటు చేయబడింది.

సహకార రంగంలో పరిశ్రమల వాడలకు ప్రోత్సాహం

పరిశ్రమల మంత్రి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 2

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ యం. లక్ష్మీనర్సయ్యగారు ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్యమండలి వారి సమావేశంలో ప్రసంగిస్తూ, కాయ సహకార పద్ధతిలో పారిశ్రామిక వాడీకల నిర్మాణానికి పూనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం తగు తోడ్పాటు నివ్వగలదని సూచించారు. ప్రభుత్వం యింతకు పూర్వమే సహకార రంగంలో యిలాంటి ఒకదాన్ని ప్రారంభించడానికి నిర్ణయించినదని, ఆయన వెల్లడించారు.

అమెరికాలో పురుషాధిక్యతలేదనీ సంఘర్షణ కుండలి ఆర్థిక సలహాదారులు శ్రీ యస్. వి. అయ్యర్‌ను సన్మానించడానికి నేడేర్పాటయిన ఒక సభలో యీవివరాలను ఆయన వెల్లడి చేశారు.

శ్రీ అయ్యర్ ప్రయోజన పరిశీలన దారుల భావాలను ప్రకటిస్తూ, వారికి పరిశీలకుల అభివృద్ధి చేసే విషయంలో వారికి గల స్వేచ్ఛతో సంపూర్ణంగా వినియోగపడేలా అవకాశాలు కల్పించబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాల్లో ప్రభుత్వ జోక్యం కనీస పరిమితులలో మాత్రమే వుండాలన్నారు. సోషలిజం లక్ష్యం సాంఘిక సంక్షేమ సాధనకు సంస్కరణకు తోడ్పడాలే తప్ప అన్నిరంగాల్లో మూగ ప్రభుత్వ జోక్యంగా మారరాదన్నారు.

శ్రీ అయ్యర్‌ను, అతిథులను ఆహ్వానిస్తూ మండలి అధ్యక్షులు శ్రీ జయచంద్రలాహిడీ ప్రసంగించారు.

ఈ సందర్భంలో ఆయన రాష్ట్ర మంత్రిమండలి సభ్యులు 10 లక్షల రూపాయలు రక్షణనిధికి విరాళా లివ్వాలనీ, ప్రస్తుతం తిరువేంద్ర సంస్థ పక్షాన 6001 లు నిధికి విరాళంగా మంత్రిగారికి సమర్పిస్తున్నట్లు ప్రకటించారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూతో బ్రిటిష్ హైకమిషనర్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

బ్రిటిషు హైకమిషనర్ సర్ పాల్ గోర్‌బూత్, బ్రిటిష్ ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ కాసిమ్ లయిబ్రరీ భారత ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూతో నేడు విడివిడిగా సమావేశాలు జరిపారు.

మన తటస్థ విదేశ విధానం సరైనదేనని శ్రీ మొరార్జీ

ఉదయపూర్ (రాజస్థాన్), ఫిబ్రవరి 2

ఈ రోజు ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి 18 క్యారట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయడాన్ని అనుమతించ బోవడంలేదని చెప్పారు.

ప్రపంచంలోని దేశాలన్నింటా 14 వన్నెల బంగారాన్నే నగలకు వాడుతున్నారనీ, మేలిమి బంగారం వాడుకునే దేశంలోతప్ప మరెక్కడా కన్పించదనీ, యిందువల్ల దేశపుకోశవృద్ధికి ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నదనీ అంటూ యీ పాత సాంప్రదాయాన్ని మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని బంగారంరూపంలో నిలవచేసేబదులు, లాభసాటిగానూ, సురక్షితంగానూ వుండే జాతీయ పొదుపు పథకాల్లో పెట్టుకోవడం మంచిదని సూచించారు.

ప్రజలు తమవద్దనున్న బంగారు నిల్వలన్నింటి లెక్కలను ప్రభుత్వం చేకరించిన తరువాత, దానిసంతటిని స్వాధీనం చేసుకుంటుందనే ప్రచారాలకు గురికావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొలంబో ప్రతిపాదనలను భారతదేశం ఆమోదించడంలో తప్పేమీ లేదనీ, యీ చర్య మన "విధాన, విశ్వాసాలకు" అనుగుణమైనదేనని, అందుకై చైనావారు సెప్టెంబర్ 8 లేఖకు బదులిగితే సంప్రదింపులకు పూనుకోవడానికి మన సంసిద్ధత తెలియజేశారు అన్నారు.

భారత తటస్థ విదేశాంగ విధానాన్ని పశ్చిమ రాజ్యాలవారూ, సోవియట్ యూనియన్ గూడా హర్షించుతున్న వాస్తవాన్ని దూసైనా మన యీ విధానాన్ని మార్చాలనిలోకానికి తమ విమర్శలను వదులుకోవడం వుచితమన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా సభలో ఉదయపూర్ జిల్లా ప్రజలిచ్చిన ఒక లక్షరూపాయల విరాళాన్ని రక్షణనిధికి సమర్పించారు.

రాజస్థాన్‌లో యీ జిల్లా ప్రజలింతవరకు 17 లక్షల రూపాయల విరాళమిచ్చారు.

నేఫా, అస్సాంలలో మానవ అన్వేషణ

షిల్లాంగ్, ఫిబ్రవరి 2

అస్సాం రాష్ట్ర ప్రభుత్వం దుమ్‌దుమాలోని 1,290 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో మానవ పరిశోధన జరిపే పక్షంలో భారత ఆయిల్ కంపెనీ అస్సాం పంపుకు లైసెన్సు యివ్వబట్టు ప్రకటించారు.

ఆ సంస్థ అధ్యక్షుడు త్వరలో యీ కార్యక్రమం ప్రారంభించుతామని ప్రకటించారు.

నేఫా ప్రాంతంలోని లోహిత్ డివిజన్‌లో 6 వందల చదరపు మైళ్ళ ప్రాంతంలోనూ మానవ నిల్వలు, పరిశోధించేటందుకు యీ సంస్థకి అనుమతి యివ్వబడింది.

నిలకడలేని సోషలిస్టు నాయకుల విధానాలు

శ్రీ త్రిలోక్‌సింగ్ విమర్శ

లక్నో, ఫిబ్రవరి 2

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ త్రిలోక్‌సింగ్ ప్రజా సోషలిస్టు - సోషలిస్టుపార్టీల వీలీకరణ సమస్య గురించి నేడిక్కడ ప్రకటనచేస్తూ తమ కార్యవర్గం చేసిన తీర్మానంపై సోషలిస్టు పార్టీ వారు తమ అభిప్రాయాల్ని పునరాలోచించుకోగలరని ఆశాభావాన్ని వెల్లడించారు.

సోషలిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వోద్యోగులు రాజకీయాలలో పాల్గొనడంలాంటి సమస్యలపై తమ విధానాలను పునరాలోచించుకోవాలని కోరారు. వారి యీ విధానం దేశంలో నియంతృత్వానికి దారితీయుచున్నదని విమర్శించారు.

తమ మహాసభలో ఆమోదించిన ఎన్నికల ప్రణాళికను మధ్యలో మార్చడం కుదరదనుటూ, వారు చేస్తున్న వాదనలను నిరాకరిస్తూ, 1962 ఫిబ్రవరి మాసంలో భారతదేశం లడక్ గురించి తగాదా పడటం అనుచితమని తీర్మానించిన పిదప 1957 ఆగస్టు కాలంనాటి సరిహద్దులు పునర్నిర్ణయింపబడాలనీ, టిబెట్ పైతం విముక్తి చేయబడాలనీ కోరుతూ వుండటం విచిత్రంగా వుందని ఆయన సోషలిస్టుపార్టీ నాయకులను విమర్శించారు.

క్రింది సభ్యులు చొరవతో లక్నోలో ప్రారంభించిన సమైక్యరాష్ట్రపు ముందుకు సాగాలనని ఆయన ఆశించారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీవారు నేడు ప్రతి జిల్లాలోనూ 1000 మంగుల ధాన్యాన్ని అత్యవసర పరిస్థితులలో వుపయోగంకోసం నిల్వచేసి వుంచాలని సూచించారు.

సాహిత్య వారం:

పుస్తక పరిచయం

ఫండమెంటల్సు ఆఫ్ సోవియట్ లా (ఇంగ్లీషు)

సంకలనం: పి. యస్ రోమాష్కిన్,
ప్రచురణ: విదేశ భాషా ప్రచురణసంస్థ, మాస్కో.
వెల: రు. 4-56 (ఇంగ్లీషు గ్రంథం)

ప్రపంచంలో ప్రధాన అగ్రరాజ్యాల్లో ఒకటిగా రూపొంది, మానవ జాతికి యుద్ధసేడ లేకుండా చేయాలనీ, సుస్థిర శాంతి స్థాపనకూ అనుబంధంగా పోరాడుతూన్న సోవియట్ సోషలిస్టుదేశమైనసోవియట్ యూనియన్‌లో, వ్యక్తి స్వాతంత్ర్యం లేదనీ, పౌరహక్కులు మన్యమనీ ఈ నాటికీ సామ్రాజ్యవాద దేశాలూ, అభివృద్ధి నిరోధకవర్గాలు విపరీతమైన ప్రచారాన్ని కొనసాగిస్తూనే వున్నాయి. కాని వాస్తవ మేమిటి? ఆ దేశం రాజ్యాంగం ఏమిటి? అక్కడ పరిపాలన ఏ విధంగా వుంటుంది? ఆ దేశంలో కార్మికులకు ఏ విధమైన సౌకర్యాలు లభింపచేసే శాసనాలున్నాయి? అని వారికి కలాంటి హామీలిస్తున్నాయి?

ఎన్నికలపద్ధతి ఏమిటి? ప్రతిపక్షాలంటూ ఉండనివ్వనపుడు అక్కడ ఎన్నికలు ఒక తతంగమని అభివృద్ధి నిరోధకులు చెప్పే దెంతవరకు నిజం?

అదేవిధంగా ఆదేశంలోగల పౌరహక్కులు ఏమిటి? ఆదేశపు శిక్షా నిబంధన లేమిటి? మన దేశంలో వున్న చట్టాలద్వారా ఏర్పడ్డ ప్రజలు వాటి లాభాన్ని పొందగల్గుతున్నారు? ఆదేశములో ఏ వర్గపు ప్రజలు లాభాలను పొందుతున్నారు?

మన వివాహ చట్టాలకు, ఆదేశపు వివాహ చట్టాలకు ప్రాథమిక భేదమేమిటి? భార్యాభర్తలకు ఎటువంటి హక్కులున్నాయి? అలాగే విడాకుల సమస్య.

అక్కడ పన్నులు ఏ ప్రాతిపదికపై ఉంటాయి? పన్నుల చట్టంఏమిటి? ఆస్తిపాస్తుల చట్టంఏమిటి?

ఈ నూతన కార్మికవర్గ రాజ్యంలో, వుద్యోగానికి గ్యారంటీయిచ్చే హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించబడింది. ఎన్నికైన ప్రజా ప్రతినిధి, తన పదవులను, సరిగా నిర్వర్తించకపోతే, ఆ ప్రతినిధిని ఆ పదవినుండి దింపివేసే హక్కు ప్రజలకుంది. ఈ విధంగా మన దేశ చట్టాలకూ, ఆ దేశ చట్టాలకూ ఎన్నో ప్రాథమిక భేదాలున్నాయి.

ఈనాడు అట్టి సోషలిస్టుదేశం గురించి నిజం తెలుసుకోవాలనే కుతూహలం ప్రతి న్యాయవాదికీ, ప్రతిమేధావికీ ఉంటడం సహజం. కమ్యూనిస్టు దేశమైనా సోవియట్ యూనియన్ పట్ల అభివృద్ధి నిరోధకవర్గాలదు వ్యవహారపరమైన ఏర్పడే పరిణామాలనివృత్తికి ఈ గ్రంథం చాలా ఉపకరిస్తుంది. ఆదేశంలో న్యాయశాస్త్రగ్రంథులుగుర్తించి, వారి దృక్పథాన్ని గురించి తెలుసుకోవడానికి, మన చట్టాలకూ, వాటికి గల లేదాను గమనించడానికి ఇది చాలా తోడ్పడుతుంది. ఇది ఇంగ్లీషు గ్రంథం.

శాస్త్రగ్రంథాలు:

అవర్ ఎట్మాస్ఫియరిక్ ఓషన్

రచన: యస్. కొలోబ్కోవ్
ప్రచురణ: విదేశ భాషా ప్రచురణ సంస్థ
మాస్కో - (ఇంగ్లీషుగ్రంథం)
వెల: రు. 4-62

అనంతమైన ఆకాశంలో, అంతమైన ప్రకృతిలో అనంతమైన రహస్యాలున్నాయి. రహస్యాలు తెలియనంతవరకూ, మానవుడు తానే ప్రకృతిలో నిస్సహాయుణ్ణనీ, తనకు కనిపించని శక్తి ఏదో తనను, తన ప్రకృతిని నడిపిస్తోందని అనుకుంటాడు. తనకు కన్పించని ఆ అతీత శక్తికి ఎన్నో పేర్లు పెట్టి పూజిస్తాడు. ఈ ప్రకృతి రహస్యాల అజ్ఞానంవల్లనే మానవుడు ఎన్నో మూఢ విశ్వాసాలకు లోనయ్యాడు.

కాని మానవుడు ప్రకృతితో సాగిస్తున్న పోరాటంలో, ప్రకృతి రహస్యాలను ఛేదిస్తూ, బలవంతుడై తేడు ప్రకృతిపై జయిస్తున్నాడు. మానవుడు అంతరిక్షంలోకి ఎగిరి, అంతరిక్ష రహస్యాలను వెలికి దీసే దశకు చేరుకున్నాడు. త్వరలోనే చంద్రలోకానికి కూడా మానవుడు వెళ్ళబోతున్నాడు.

ఈ చిత్ర విచిత్ర ప్రకృతి పరిశోధనల పరిణామం ఈనాడు సామాన్య మానవునికి కూడా ఎంతో ఆసక్తికలుగచేసింది. విజ్ఞానశాస్త్రం తెలుసుకోవాలని సామాన్య మానవుడే తహతహ లాడుతూంటే, మేధావులూ, తాత్వికులూ, శాస్త్ర విద్యార్థులూ శాస్త్ర విజ్ఞానం పట్ల అలసత్వంతో ఎలా వుండగలరు?

ఈ గ్రంథం మనం ఆకాశంలో చూచే మబ్బులను గురించి, ఉరుములను, మెరుపులు, తుపానులు, భారీవర్షాలు,

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణం నిలిపివేత

ఆందోళనకరమని పార్లమెంటు సభ్యులు శ్రీ పి. లక్ష్మీదాస్, శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారల ప్రకటనలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2

హైదరాబాద్ సమీపంలో రామచంద్రపురంవద్ద భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపి వేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాల ఆందోళన కరమని విమర్శిస్తూ పార్లమెంటు సభ్యులూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉద్యోగుల సంఘ కార్యదర్శి అయిన శ్రీ పి లక్ష్మీదాస్, రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రకటనలు చేశారు.

శ్రీ పి. లక్ష్మీదాసు తన ప్రకటనలో ఇలా అన్నారు:

"కేంద్ర ప్రభుత్వ ఈ కర్మాగారం జాతీయ సమైక్యతా పాఠనలక్ష్యానికి భిన్నంగానూ, వివిధ రాష్ట్రాల్లో సమతూకంగా పారిశ్రామికాభివృద్ధి సాధించుకొనున్న విధాన ప్రకటనకు గూడా భంగకరంగా వుంది. ప్రభుత్వం యీ విషయంలో అవలంబిస్తున్న విధానాల వివరాల్లోకి ప్రస్తుతం వెళ్ళకుండా రాజమండ్రపురం భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ విషయమే తీసుకుంటే కేంద్రవిభాగాలు నిలకడ లేనివిగానూ, పూగినీలాటగానూ వుంటున్నవి.

"ఆదిలో 64 కోట్ల వ్యయంతో యీ పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో నిర్మింపబడుతుందని తెలిసినప్పుడు రాష్ట్రంలో పుద్యోగ కల్పనాకళాలు హెచ్చగల దని ప్రతిబక్కరూ సంతోషించారు.

"మరికొన్ని మాసాలకే యీ ఫ్యాక్టరీని కెండుగా విభజించుకొనారని, 85 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ఒక్క భాగం మాత్రమే ఆంధ్ర ప్రదేశ్‌లో నిర్మించుకొనారని తెలియజేశారు. కేంద్రాన్ని గట్టిగా నిలదీయగలిగిన, పిత్తిడి పెట్టగలిగిన రాష్ట్రాలవారికే యీ వ్యవహారాలు లాభసాటిగా వుంటుని తెలిపోయింది. మన రాష్ట్రానికి ఎరువుల ఫ్యాక్టరీ, న్యూస్‌ప్రింటుఫ్యాక్టరీ, మెరీన్ డీజిల్ యింజన్ల కర్మాగారమూ కన్పడని ఆశించిన ఆశలు మన్ము పయి. చివరకు యీ భారీవిద్యుత్పరికరాల పరిశ్రమయినా మనకు వచ్చిందిగదా అని సంతోషించాము.

"గత కొండు సంవత్సరాల్లోనూ, 8 వేల ఎకరాల స్థలం సేకరించబడినూ, మూడు కోట్ల రూపాయల ఖర్చుచేసి నిర్మాణాలు ప్రారంభించడమూ జరిగింది.

"ఈ మధ్యకాలమా యీ కార్యక్రమాల వేగం తగ్గిపోయిందన్నారు. తమ జాతీ కేంద్ర పరిశ్రమల శాఖ వారు ఈ పనిని పూర్తిగా నిలిపి వేయాలని నిర్ణయించారని తెలిసింది. ఈ పరిస్థితి ఆందోళన చెందిన ఆంధ్ర పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గ మొకటి భారీ పరిశ్రమల మంత్రిగారిని సందర్శించింది. కేంద్ర విద్యుచ్ఛక్తి కమిషన్ వారు తమకు 100 కిలోవాట్ టర్బయిన్లు అవసరమని తెలిపిన ఫలితంగా, యీమధ్య వాటి నిమిత్తం కనిపెంచబడిన బడిందని మంత్రి తెలిపారు కేశారు. కమిషన్ వారు తమ నిర్ణయాన్ని తెలియ జేయగలరని ఆయన చెప్పారు.

"పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గం యీ విషయం త్వరగా ఒక నిర్ణయానికి వచ్చి విలంబన లేకుండా పని సాగించాలని విజ్ఞప్తి చేసింది. అయితే, అత్యవసర పరిస్థితులపేరిట, యీ నిర్మాణం మొత్తంగా నే నిలుపు చేయబడుతున్నట్లు వదంతులు బలంగానున్నవి.

"అత్యవసర పరిస్థితి కారణంగా ప్రణాళికా కేటాయింపుల్లో కోతలు పెట్టడం జరగదని భారత ప్రధానులవారిన విధాన ప్రకటనకిది విరుద్ధంగా వుంది.

"పై అధికారులు, యీ ఫ్యాక్టరీ నిర్మాణ కార్యకలాపాలు నిరాటంకంగా సాగించేటందుకు అనుమతి నివ్వాలని, ప్రజలలో తీవ్ర సంచలనం ప్రబలకుండా దృష్ట్యా కేంద్రం తన విధానాన్ని సవరిస్తుందనీ ఆశిస్తున్నాను" అన్నారు.

శ్రీ విశ్వేశ్వరరావుగారి ప్రకటన

శ్రీ విశ్వేశ్వరరావుగారి ప్రకటన ఇలా వుంది:

హైదరాబాద్ సమీపంలోని రామచంద్రపురంలో నిర్మింప తలపెట్టిన భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని తరలిస్తారనే వార్త ప్రజలందరినీ కలవర పరుస్తున్నది. కోట్లాది గడుస్తున్నకొద్దీ ఇది నిజమేనని విస్తున్నది. ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు తన విషయంపై కేంద్ర అధికారులు అభయం ఇచ్చినా కేంద్రం యిక్కడనుండి తన పరిశ్రమను మరోచోటికి తరలించడానికే కాలయాపన చేస్తున్నట్లు కనపడుతున్నది.

100 మెగావాట్లు టర్బయిన్లను ఉత్పత్తి చేయడానికి సాంకేతిక ఇబ్బందులున్నట్లే అని మొత్తం పరిశ్రమ కొలకొల్ప నిశ్చేష్టులయ్యారు. అందువల్ల పరిశ్రమను ఇక్కడనుండి తరలించడానికి సాంకేతిక కారణాలే ముఖ్యం దని స్పష్టం అవుతున్నది. ఇక్కడి నుండి ఈ పరిశ్రమను తరలించడానికి ఉత్పత్తి లేకపోతే దీనికి సంబంధించిన వ్యూహ నిర్మాణాన్ని ఎందుకు అవుతాయో అర్థం కాదు. కేంద్ర విద్యా సహకారంతో గాని, ఇంకొకరి సహకారంతో అయినా గాని పరిశ్రమను రామచంద్రపురంలో కొలకొల్పాలనే చిత్తశుద్ధిని కేంద్ర ప్రభుత్వం కల్గివుంటే మొత్తం పనిని ఆపుచేయాల్సిన అవసరం లేదు.

నిపుణులతో నిండిన కేంద్ర జల విద్యుత్ కమిషన్ కొద్దిరూపాయల్లో ఇన్ని పొట్లు ఎందుకు టర్బయిన్ల ఉత్పత్తికి కేంద్ర మార్పాలో సామాన్యులకు అర్థం గాని విషయం. టర్బయిన్ల ఉత్పత్తికి, పరిశ్రమను కొలకొల్పే స్థలానికి గల సంబంధం ఏమిటో అసలు అర్థం కావటంలేదు.

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీని అక్కడనుండి తరలించడానికి కారణం, రాష్ట్రప్రభుత్వం తమకు కలుగజేస్తానన్న సౌకర్యాలు కలిగించలేక పోయినట్లయితే వాటిని ప్రజలకు తెలియపర్చాలి. ఈ ఈ పరిశ్రమ నిర్మాణాన్ని ఆపుచేయడానికి తోడు, ఆంధ్రకుచెప్పే సిమెంటు ఉక్కు కోటాలో నూటికి 25 శాతాన్ను తగ్గించి వేశారు. దీనంతటినీ చూస్తుంటే ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక కమిషనరు పాటుతనాన్ని తగ్గించాలనే కోరిక కేంద్రానికి ఉన్నట్లు కనపడుతు.

జాతీయ సమగ్రతను కాపాడతానని, ప్రాంతీయ అసమానతలను తొలగిస్తానని చెప్పే కబుర్లన్నీ ఉత్తబూటకం అని దీనినిబట్టి తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని ఆంధ్ర ప్రజల ప్రేక్షకులవలే దూరం ఉంటుకుంటూరని తలిస్తే వారు పెద్ద పొరపాటు చేసినవారవుతారు. నాగార్జున సాగర్ కోసం, ఆంధ్రరాష్ట్ర సాధనకు, అదేరకంగా విశాలాంధ్ర నిర్మాణాన్ని సాధించిన ఆంధ్రులు ఇంకా దూరం ఉంటుకుంటూరనుకోవటం పెద్దపొరపాటు. ఆంధ్ర ప్రజలు విశ్వంభిస్తే వారిని ఆ శక్తి మరి ఈ భూతలంమీద ఉండదు.

రాజ్యాంగ చట్టం 311 సెక్షన్ సవరణ

తంతి, తపాలా ఉద్యోగుల అసమ్మతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ఈ వారం యిక్కడ సమావేశమైన తంతి, తపాలా పనివారి జాతీయ సమాఖ్య కార్యదర్శివర్గం భారతప్రభుత్వం రాజ్యాంగచట్టంలోని 311 సెక్షన్‌ను సవరించి తలపెట్టడంపట్ల తన తీవ్ర ఆందోళనను ప్రకటించింది. ఈ విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులుగారు ఒక ప్రతిపత్రికా ప్రకటనలోనూ, రాజ్యాంగచట్టంలోని యీ భాగాన్ని సవరించడం ద్వారా ప్రభుత్వోద్యోగులపై శిక్షణా చర్యలు తీసుకునే సందర్భంలో వారికి తమ సంజాయిషీ సమర్థంగా యిచ్చుకొనేఅవకాశం కల్పించేటట్లు, 'తమపై ఆరోపణలగురించి చెప్పుకొనవచ్చు' నకే పరిమితి చేయడం అన్యాయమన్నారు.

ఈ సవరణద్వారా అవినీతి, లంచగొండితనాలకు సంబంధించిన ఆరోపణల్లో గట్టి చర్యలు తీసుకోవడం సాధ్యపడకుండనే వారనను తమ కార్యదర్శివర్గం నిరాకరిస్తున్నదని, శేషారోపణతో పాటు సేవ నిర్ణయాధికారాన్ని పైకం తనపరంగానే అట్టే పెట్టుకున్న ప్రభుత్వం తన అధికారుల విషయంలో పక్షపాత న్యాయం కల్పించదలచాలని తాము అభిప్రాయపడుతున్నట్లు ఆయన తెలిపారు.

అంకారా విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 78కి పెరుగుదల

అంకారా, ఫిబ్రవరి 2

నిన్న ఒక ఎస్ కాంటు విమానం లోపలో టర్కీ దక్షిణ విమానం గాలిలో ఒకదాని కొకటి ఢీకొని కూలి అంకారా నగరం మధ్యలో పడిపోగా 78 మంది మరణించారని అధికారిత్యా తేలు ప్రకటించబడింది.

గతరాత్రి గాయపడ్డవారిలో 11 మంది హాస్పిటల్‌లో మరణించారనివార్త. నిన్నటికి అందినవార్త ప్రకారం దనిసోయినవారి సంఖ్య 69, గాయపడ్డవారు 92 మంది.

మరిపోయిన వారిలో ఒక బ్రిటిష్ పైలట్, టర్కిష్ టర్కీ విమాన దళానికి చెందినవారు ఉన్నారు.

అట్లాంటిక్ కూటమిలో చీలికలు : ఆందోళనకరమని కెన్నెడీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 2

అట్లాంటిక్ కూటమి జీవాలమధ్య చీలికలు వస్తున్నందుకు అమెరికా అధ్యక్షులు కెన్నెడీ, నిన్న శాంతి సభలో ప్రసంగిస్తూ ఆందోళన తెలిపారు.

ఫ్రెంచి ప్రభుత్వం పూర్తిగా స్వతంత్ర వైఖరిని అవలంబించడమే ఈ చీలికలకు కారణమన్నారు. ఈ చీలికల సమస్యే ఇప్పుడు అమెరికా ప్రభుత్వం ముందున్న ప్రధాన సమస్య అని ఆయన అన్నారు. సోవియట్, వైశాదేశాలమధ్య విభేదాలు తీవ్రమవుతూన్న సమయంలో ఈ చీలికలు రావడం అమెరికా ప్రభుత్వానికి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు.

కొన్ని దక్షిణ అమెరికా దేశాలు ఎదుర్కొంటున్న "రాజకీయ, ఆర్థిక చిక్కులు" విషయంకూడ దానికు ఆందోళన కలిగిస్తున్నదన్నారు.

గ్రీకు రాజ దంపతులు ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

గ్రీకు రాజదంపతులు పారీ, పెదరాలు నేడు ఢిల్లీ అనుదేశారు. భారత దేశ పర్యటన నిమిత్తం వీరు వచ్చారు.

వీరికి విమానాశ్రయంలో రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ స్వాగతం చెప్పారు. భారత-చైనా సరిహద్దు వివాదంలో గ్రీస్ భారతదేశంపట్ల తన అభిమానాన్ని కల్గివున్నందుకు రాధాకృష్ణన్ ఆయనను అభినందించారు.

విమానాశ్రయంలో వీరికి స్వాగతమిచ్చిన వారిలో ప్రధాని నెహ్రూ, ఉపరాష్ట్రపతి జాకీర్ హుస్సేన్, శ్రీమతి ఇందిరాగాంధి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు ఉన్నారు.

స్వాగతానికి సమాధానం చెబుతూ ఈ విజయంలో అంతిమ విజయం భారతీయులదేనని కింగ్ పాల్ అన్నారు.

మేము భారతదేశం వచ్చినప్పుడు మాతోపాటు భారతదేశ ప్రజలకు గ్రీక్ ప్రజల స్నేహపూర్వక సందేశాన్ని తెచ్చాం. అని ఆయన అన్నారు.

భారతదేశంలో గ్రీకు రాజదంపతులు పర్యటించటానికి తమ ఆశయాన్ని తెల్పినందుకు రాధాకృష్ణన్ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఢిల్లీ మేయరు, నూరుద్దీన్ అహమ్మద్ పార్లమెంటు పూలమాలాలంకృతులనుచేశారు.

విజయవాడలో అగ్ని ప్రమాదం

20 ఇండ్లు దగ్ధం 30 వేల రూపాయల నష్టం

విజయవాడ, ఫిబ్రవరి 2

విజయవాడలోని లబ్బీపేటలో పశువుల ఆస్పత్రి దగ్గర జేటిసాయంత్రం సుమారు మూడున్నర గంటలకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని 20 పూరిండ్లు పూర్తిగా కాలిపోయాయి. 85 కుటుంబాల నిరాశ్రయమయ్యాయి. సుమారు ముప్పైవేల రూపాయలకు నష్టం ఉంటుందని అనుకుంటున్నారు.

గాలి విపరీతంగా వీస్తుండటంకలవటంటలకు అదుపులోనికి తీసుకురాలేకపోవటం చాలా కష్టమైంది.

ఇండ్లలోని వస్తువులుకూడా పూర్తిగా కాలిపోయాయి. శ్రీ ఆకర్ల పుల్లయ్య యింట్లో సుమారు రు 250 లు కరెన్సీ కాలిపోయింది. ఎవరికైనా గానీ మొత్తం పెయ్యిరూపాయలు కరెన్సీ మంటల్లో కాలిపోయినదనుకుంటున్నారు.

పేటలోని యువకులు అగ్నిబాధితులకు అన్ని విధాల సహాయం చేశారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ టి. కాళేశ్వరరావు, ఇతర కమ్యూనిస్టు సభ్యులు, పురపాలక సంఘ సభ్యుడు శ్రీ కొంటు గౌరయ్యగార్లు బాధితులకు తక్షణ సహాయం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. (వి. వి.)

పిప్లానీలో ఆయిల్ టాంకర్‌కు అగ్ని ప్రమాదం

భోపాల్, ఫిబ్రవరి 2

పిప్లానీలోని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకి చెందిన ఒక ఆయిల్ టాంకర్‌కు నేడు నిప్పంటుకున్నది.

వైరాఘర్ విమానాశ్రయానికి చెందిన అగ్నిమాపకదళం ఈ మంటల కార్చడానికి సహాయపడింది. శాలుఫెర్ ఇంజన్లతో 2½ గంటలకాలం హోరాహోరీ పోరాటం అనంతరం మంటలను అదుపులోకి తేగలిగారు.

ఫ్యాక్టరీకి చెందిన 14 మందికి మంటల వార్పేటప్పుడు నిప్పంటుకొని గాయాలయ్యాయి.

ప్రతిభా విశేషములతో మూట్లాడుకూడా ఈ ప్రమాదానికి కారణం ఏమిటో ఇంతవరకు తెలియలేదని ఒక అధికారి అన్నారు.

దేశంలో 37.72 కోట్ల రక్షణనిధి వసూలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

ఇప్పటికి కేంద్రానికి అందిన లెక్కలనుబట్టి దేశం మొత్తంమీద 37.72 కోట్ల రూపాయలు రక్షణ నిధికి వసూలు అయ్యింది. ఈ మొత్తంలో ఇంగ్లండు నుండి వచ్చిన 25 లక్షలు, ఇతర దేశాల నుండి వచ్చిన 38 లక్షలు కూడా ఉన్నాయి.

బంగారంరూపంలోనున్నబంగారుఆభరణాల రూపంలోను సుమారు 13,85,19 గ్రాముల బంగారం రక్షణనిధికి వసూలు అయిల్లది.

పశ్చిమజర్మనీ ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి రాజీనామా

బాన్, ఫిబ్రవరి 2

పశ్చిమజర్మనీ ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఆల్ఫ్రెడ్ ముల్లర్ ఆర్మాక్ నేడు తన పదవికి రాజీనామా ఇచ్చారు. కామన్‌మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశంగురించి బ్రసెల్సులో జరిగిన సమావేశంలో ఈయన ప్రధానపాత్ర వహించారు.

హోంమంత్రి అండమాన్ పర్యటన

నాగపూర్, ఫిబ్రవరి 2

కేంద్రహోంమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి అండమాన్ పర్యటన నిమిత్తం నేడిక్కడనుండి వచ్చారు.

రిక్షా వారికి కేరళ ప్రభుత్వ రుణం

అలెప్పీ, ఫిబ్రవరి 1

అలెప్పీనగరంలోని రిక్షా కార్మికుల సహకార సంఘానికి కేరళ రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయల అప్పు మంజూరు చేసింది.

ప్రజావసర పరిశ్రమగా బొగ్గు పరిశ్రమ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

బొగ్గుపరిశ్రమను ప్రజావసర పరిశ్రమగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన 6 మాసాలవరకు అమలులో ఉంటుంది.

పరిశ్రమల రూపంలో భారత్‌కు రష్యా అప్పు రు. 380 కోట్లు

మాస్కో, ఫిబ్రవరి 2

గత దశాబ్దంలో సోవియట్ రష్యా పరిశ్రమల రూపంలో భారత దేశానికి ఇచ్చిన అప్పు 380 కోట్ల రూపాయలు అని టాస్ వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

సింగపూర్‌లో వామపక్ష ముఖ్యుల అరెస్టు

బ్రూనీ స్వాతంత్ర్య పోరాటానికి తోడ్పడుతున్నారని సాకు

సింగపూర్, ఫిబ్రవరి 2

ఈవేళ తెల్లవారుజామున సింగపూర్ పోలీసులు పెద్దఎత్తున దాడులుజరిపి ప్రముఖ వామపక్ష రాజకీయ నాయకులను, ట్రేడ్ యూనియన్ నాయకులను, పాత్రికేయులను అరిస్టుచేశారు. సింగపూర్ అంతరంగిక భద్రతాసమితి, మలయా రాజధాని కౌలాలంపూర్‌లో గతరాత్రి జరిపిన రహస్య సమావేశంలో ఈ అరెస్టులు జరపాలన్న నిర్ణయం జరిగింది.

ఈ సమితి సమావేశాల్లో బ్రిటిష్, మలయా, ప్రభుత్వాల ప్రతినిధులుకూడా పాల్గొంటారు.

1910 లో దేశంలో అత్యవసరపరిస్థితి అంతమయిన తరువాత ఇంత పెద్దపెట్టున అరెస్టులు జరగడం ఇదే మొదటిసారి.

ఇండొనీషియాపై నెపం

సింగపూర్ ప్రభుత్వ వర్గాలు, ఈ అరెస్టులకు ఇండొనీషియాపై నెపం పెడుతున్నాయి.

ఉత్తర బోర్నియోలో బ్రిటిష్ వలస పాలనపై తిరుగుబాటు ప్రారంభించిన బ్రూనీ జాతీయ విముక్తి సైన్యానికి సహాయంగా ఇండొనీషియా తన సైన్యాలను పంపడానికి సిద్ధమవుతున్నదనీ, సింగపూర్‌లో వామపక్ష వర్గాలు బ్రూనీ తిరుగుబాటుదార్లపట్ల సానుభూతి గల వారనీ, అధికార వర్గాలు ఈ అరెస్టులకు పూనుకున్నారు.

మలేషియా సమాఖ్య నిర్మాణ పథకాన్ని, "బయటివారి సహాయంతో" భగ్నం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిరాకరించేందుకే ఈ అరెస్టులను జరిపారని సింగపూర్ భద్రతా సమితి ప్రకటించింది.

మలయా సింగపూర్, ఉత్తర బోర్నియో, బ్రూనీ, సారవాక్‌లను కలిపి, మలేషియా సమాఖ్యగా ఏర్పాటు చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం, మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌లు ఒక పథకం తయారుచేశారు. బ్రూనీని ఇందులో చేర్చకూడదనీ, ఉత్తర బోర్నియో, బ్రూనీ, సారవాక్‌లకు స్వయంనిర్ణయాధికారం ఇవ్వాలనీ, బ్రూనీ స్వాతంత్ర్య పోరాట నాయకుల ముఖ్య డిమాండు.

సింగపూర్ భద్రతా సమితి సమావేశంలో పాల్గొని కౌలాలంపూర్ నుండి తిరిగి వచ్చిన సింగపూర్ ఆర్థిక మంత్రి డాక్టర్ గోహ్ కెంగ్ స్వీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, "కమ్యూనిస్టు ప్రమాదాన్ని పూర్తిగా నిర్మూలించేంతవరకూ భద్రతా చర్యలు కొనసాగుతా" యని అన్నారు.

ఈవేళ అరెస్టయిన వారిలో ప్రధాన ప్రతిపక్ష యువ పార్టీ సాక్ సోసలిస్టు పార్టీ అధ్యక్షుడు రయాత్ బాబాజాన్, ప్రధాన కార్యదర్శి లిమ్‌చిన్ పియాంగ్ మొదలయిన ప్రముఖ నాయకులు ఉన్నారు.

ఈ పార్టీ కార్యాలయాన్ని, అనేక వామపక్ష ట్రేడ్ యూనియన్ల కార్యాలయాలకూ, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు కూడా.

సింగపూర్ జాతీయ పాత్రికేయ సంఘం ప్రధాన కార్యదర్శి మహాదేవ్, ప్రముఖ కౌలాలంపూర్ పత్రిక "ఉటుసాన్ మెలాయు" మాజీ సంపాదకుడు పయ్యాడ్ జహారీలను, ఈ వేళ ఉదయం, వారు ఇండొనీషియాకు జయబుడేరబోతూండగా అరెస్టుచేశారు. ఇండొనీషియా పాత్రికేయుల సంఘం ఆహ్వానంపై కొందరాలాంపాటు ఇండొనీషియాలో పర్యటించేందుకై వారు వెళ్ళాలనుకున్నారు.

వామపక్షాల వారి అరెస్టులు ఇంకా సాగుతాయనీ, మొత్తం అరెస్టుల సంఖ్య రెండు, మూడువందల వరకు పెరగవచ్చునని, రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

కొన్ని "కమ్యూనిస్టు" పత్రికలను నిషేధించడానికి కూడా నిర్ణయం జరిగిందని, సింగపూర్ అంతరంగిక భద్రతా సమితి తన ప్రకటనలో తెలిపింది.

బారిసాన్ సోషలిస్టు పార్టీ, బర్మా ప్రజాతంత్ర సంఘటనలు, కమ్యూనిస్టుల ఆధిపత్యంకింద పనిచేస్తున్నాయనికూడా సింగపూర్ అంతరంగిక భద్రతాసమితి తన ప్రకటనలో ఆరోపించింది. "మలేషియా నిర్మాణపథకాన్ని భగ్నం చేయడానికి వీరు తమ సర్వశక్తులా కృషి చేస్తున్నార"ని కూడా అన్నది.

"బ్రూనీ తిరుగుబాటుని ఈ కమ్యూనిస్టులూ, వారి సానుభూతిపరులూ బహిరంగంగా బలపరిచారు. అవకాశం దొరకగానే చట్టబద్ధ మయిన పద్ధతులకు వీరు స్వస్తి చెబుతారని ఈ రూపంగా వారు స్పష్టం చేశారు"ని ఈ భద్రతా సమితి తన ప్రకటనలో వ్యాఖ్యానించింది.

మలేషియా నిర్మాణం జరిగే సమయంలో "కమ్యూనిస్టులు దౌర్జన్యమూ, బెదిరింపులూ తెచ్చి పెట్టకుండా" ఈ అరెస్టులూ, కమ్యూనిస్టు పత్రికల నిషేధమూ నివారింప గలవని కూడా అన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు 31 న తేదీని మలేషియాను ఏర్పాటుచేయాలని బ్రిటిష్, మలయా ప్రభుత్వాల ఉద్దేశం.

అసత్యారోపణకు సుబాంద్రియో ఖండన

జకార్తా, ఫిబ్రవరి 2

బ్రూనీ పరిణామాలపై ఇండొనీషియా కలుగజేసుకొనే దళాల సమీకరణ జరుగుతున్నాయని బ్రిటిష్, మలయా, సింగపూర్ ప్రభుత్వాలు చేస్తున్న ఆరోపణలు అసత్యాలని, ఇండొనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడిక్కడ ఖండించారు.

భారత-చైనా తగాదా విషయంపై భారత ప్రధాని నెహ్రూతో తర్కలు జరిపి ఢిల్లీనుండి జకార్తా కెళ్తూ ఆయన దారిలో థాయిలాండ్ రాజధాని బాంకాక్‌లో కొద్దిసేపు ఆగినప్పుడు విలేకరులు ఆయనను కలుసుకున్నారు.

ప్రధాని నెహ్రూతో తన చర్చల సత్ఫలితాలు ఉన్నవనీ, కొలంబో ప్రతిపాదనలకు రెండు దేశాలవారూ తమ సమస్యలమీదాన్ని కొద్దికాలంలోనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

వజీరిస్తాన్‌లో క్షామ పరిస్థితులు

కరాచీ, ఫిబ్రవరి 2

పాకిస్తాన్‌లోని ఆగ్నేయ ప్రాంతంలోని, దక్షిణ వజీరిస్తాన్ ప్రాంతంలో కరువు పరిస్థితులు ఏర్పడినట్లు ప్రకటించబడింది.

ఆప్రాంతంలోనీటిమొద్దికి అధికంగా ఉన్నదని, కొండజాతులలో నీరు ప్రవహించటంలేదని వార్తలు తెలియచేస్తున్నాయి. ఈ సంవత్సరం పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి.

కాంగోకి మలయా సేనల ప్రయాణంరద్దు

కౌలాలంపూర్, ఫిబ్రవరి 2

కాంగోలో ఐరాస సైన్యంలో భాగంగా పనిచేస్తున్న మలయా సైనిక దళాల స్థానంలో కొత్త సైనిక దళాలను పంపే ప్రయత్నాన్ని మలయా ప్రభుత్వం మానుకుంటుందని. నేడిక్కడ అధికార ప్రకటన తెలుపబడింది.

'మలేషియా' విషయంలో ప్రస్తుతం ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా ఈ నిర్ణయం జరిగిందని అధికారులు తెలిపారు.

కుష్ఠువ్యాధుల డాక్టరుగారి రాక!!!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంథే రఘురామగుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

తిరుపతి, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, పాలకొల్లు, పిఠాపురం, తుని, వరంగల్, హైదరాబాదు, నిజామాబాదు, అనంతపురం పట్టణములకురాక!

4-2-63 సోమవారము పగలు 1 గం. నుండి 5-2-63 మంగళవారము పగలు 12 గం. వరకు
రూం. నెం. 21, గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు.

6-2-63 బుధవారం ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రూం. నెం. 8, మాడర్న్ హిందూ హోటల్, పాత్రుడురోడ్, విజయవాడ.1

7-2-63 గురువారం ఉ॥ 8 గం. మొదలు సా॥ 5 గం. వరకు
హనుమాన్‌టాకీస్, రాజమండ్రి.

9-2-63 శనివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
కోశాధ్యక్షుల్ అల్లిపురం జంక్షన్, పాలకొల్లు.

10-2-63 ఆదివారము ఉ॥10 గం. నుండి సా॥ 4 గం. వరకు
డి. వి. వి. కెమికల్స్, రైల్వేస్టేషన్ సమీపములో, అనంతపురం

11—2—63 సోమవారము పగలు 1 గం నుండి సా॥ 4 గం. వరకు
వనమయిమంతుల పోపలాజగారిసత్రం, తుని.

13—2—63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
రూం. నెం. 5, యూనివర్సల్‌లాడ్జింగ్, బస్‌స్టాండులో, హనుమకొండ.

14—2—63 గురువారము పగలు 2 నుండి 15—2—63 శుక్రవారము పగలు 12 గం. వరకు.
రూం. నెం. 17, శంకర్ షేర్ హోటల్, అప్జల్‌గంజ్, గౌలిగూడ తమన్‌వద్దగల, హైదరాబాదు.

16—2—63 శనివారము ఉ॥ 8 గం. నుండి పగలు 3 గం. వరకు
రూం. నెం. 4, తిరిపి శ్రీ కృష్ణభవన్ బోర్డింగ్ & లాడ్జింగ్ గాంధీబొమ్మవద్ద, నిజామాబాద్.

18—2—63 సోమవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
కాంతివిహార్ రిసైటింగ్‌రూమ్స్, అనంతపురం.

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, వక్షవాయువు, కోరలు, సిల్పి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి. డయాబిటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు, (కడుపునొప్పులు) పన్నుపాటివారు లావగుటకు సమస్త మొండివ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. శేషభాగ కోరికపై ఉచితముగ పంపబడును.

సూచన: డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే సద్వయి చేయుటకు ఔషధమునకై పూర్తిసైకము ముందుగా చెల్లించిన, వారిపేరు రిజిష్టరు చేసికొని, వరుస సంఖ్యతో ఔషధము పంపెదము.

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రూ 5/- లు.

పాతరోగులకు సలహా ఉచితము.

గమనిక:—ఔషధములు తీసికొనగోరువారు డాక్టరుగారికి పూర్తిసైకము చెల్లించి తీసికోవచ్చును. ఔషధమునకు అర్థరిచ్చువారు, డాక్టరుగారికి కన్సిలేషను రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత సైకమునకు ఔషధములు కంపెనీనుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపసు తీసుకోబడవు. తీసుకొన్న అడ్వాన్సులు వాపసు యివ్వబడవు.

ఫోన్ నెం. 22

టెలిగ్రామ్: 'లెప్రసీ'

మార్కాపురం పోస్టు,

కర్నూలు జిల్లా, (ఏ. పి.)

ఇట్లు,

మేనేజరు,

అమరజ్యోతి ప్రొడక్ట్స్,

పి. బి. నెం. 28.

బియ్యం సేకరణకు జిల్లాలవారీగా కోటాలు

విజయవాడ, ఫిబ్రవరి 2

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఏడు మిగులు జిల్లాలనుండి రెండున్నర లక్షల టన్నుల బియ్యం సేకరించటానికి పన్నాలు పూర్తి అయ్యాయి. ప్రతి జిల్లా నుండి సేకరించాల్సిన బియ్యం అందజాలు కూడ పూర్తి అయ్యాయి.

తూర్పుగోదావరిజిల్లానుండి 40 వేల టన్నులు, పశ్చిమగోదావరిజిల్లానుండి 70 వేల టన్నులు, కృష్ణాజిల్లానుండి 60 వేల టన్నులు, గుంటూరు జిల్లానుండి 35 వేల టన్నులు, నెల్లూరు జిల్లానుండి 20 వేల టన్నులు, నిజామాబాద్ జిల్లానుండి 15 వేల టన్నులు, వరంగల్లు జిల్లానుండి పదివేల టన్నులు బియ్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె పట్టాభిరామయ్య తన కార్యాలయాన్ని నిన్నటినుండి విజయవాడలో ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖ తరఫున నియమించిన ప్రత్యేక డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఇ. య

రేడియో

మంగళవారం, ఫిబ్రవరి 5
శ 1884, మాఘ 16

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 ప్రసారవిశేషాలు; 6-45 భక్తి రంజని (వి. కి.); 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 వేదవిశేషం; 7-20 జానపద గీతాలు; 7-30 వయోలిన్; 8-00 ఆం వా; 8-15 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం; 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 గానమృతధార; 11-40 ఉన్నత పాఠశాలలకు (హై. కి); 12-10 భారతదేశము నైసర్గికము - రూపకం; 12-30 కార్మికుల కార్యక్రమం (హై. కి.); 1-00 పేరంటం: స్త్రీల కార్యక్రమం; 1-30 లలిత సంగీతం; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 (పాం. వా; 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-0 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం: జాతీయగీతం; 7-30 సాహిత్యసందిని (హై. కి); 7-45 రేడియో వార్తావాహిని (హై. కి.); 8-0 పాండవజన్యం: రూపకం; 8-30 కన్యలతిలోతలు కోరిన పాటలు; 9-0 ఆం వా; 9-30 విశ్వవిద్యాలయాలకు (హై. కి.); 10-0 భిక్షు ప్రతిజ్ఞ: కథా కాలక్షేపం; 10-30 ఆం. వా; 10-35 కథా కాలక్షేపం; 11-0 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-45 భక్తి రంజని (వి. కి.); 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 ప్రభాతగీతం; 7-20 విజయవాడ వరె; 7-3 భగవద్గీత; 7-45 దేశభక్తి పాటలు; 8-0 ఆం. వా; 8-15 విజయవాడవరె, 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: ఉన్నతపాఠశాలలకు; 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమం; 1-0 పేరంటం: స్త్రీలకు (వి. కి.); 1-30 వాద్యగోష్ఠి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-0 హై. వి. వరె; 3-10 ఉ. వా; 2-30 హై. వి. వరె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 (పాం. వా; 6-20 గుంపుసంగీత; 6-30 నారదవాణి; 7-00 తె. వా; 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 ఉ. వా; 7-45 రేడియో వార్తావాహిని; 8-0 శ్రోతలు కోరిన పాటలు; 8-30 శాంతి; 9-0 ఆం వా; 9-15 ధ్వని రేఖ; 9-30 విశ్వవిద్యాలయాలకు; 10-0 భజన్; 10-30 ఆం. వా; 10-30 వయోలిన్; 11-0 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

39.42 మీ (3855 కిలోసై.)

ఉదయం: 6-30 హై. ఎ. వరె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ 6120 కిలోసై)

8-0 హై. ఎ. వరె; 9-0 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ వరె; 12-10 వేణువు నిలయవిద్వాంసులు; 12-30 హై. ఎ. వరె; 2-0 జాతావరణ సూచన, తె. శాంతి, 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలో సై.)

సాయంత్రం 6-0 హై. ఎ. వరె; 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-0 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సాహిత్యసందిని: సాహిత్య కార్యక్రమం; 7-45 హై ఎ. వరె; 10-0 హరికథ (వి. కి); 11-30 హై. ఎ. వరె; 10-35 హరికథ; 10-0 జాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 సుంకరి గానం; 7-0 తె. వా; 7-15 సంగీతమాల; 7-30 వెయిటి కుర్రవాళ్ళ; 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

49.30 మీ (6085 కిలోసై)

మధ్యాహ్నం: 12-0 కార్మిక కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలలకు; 1-0 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-0 మధురగీతం; 2-10 మ. ఎ. వరె; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-0 ఆం. వా; 6-5 ప్రాంతీయ వెయిటింగ్; 6-30 జాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమవివరణ (తమిళం); 6-35 పి. వి. కిట్టప్ప; 7-00 తె. వా; 7-15 గోటు వాద్యం: నిలయవిద్వాంసులు; 7-30 తియచిలకలె; 9-0 ఆం.వా; 9-15 సూపకం (ఆంగ్లం); 10-0 మ. ఎ. వరె; 10-35 ప్రసార సమాప్తి.

ఈవారం ధరల సమీక్ష

విజయవాడ, ఫిబ్రవరి 1

విజయవాడ మార్కెటింగు ఆఫీసరు కడందచేసిన తి 1-2-53 తో అంతమయ్యే వారములో ధరల సమీక్ష: (ఒక క్వింటాల్ ధరలు ఒక క్వింటాల్ అనగా 100 కి లో గ్రాములు లేదా 220½ పౌన్లు)

1. నెల్లూరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 14,191 క్వింటాల్స్ బియ్యం లో, ఈ వారం 13,150 క్వింటాల్స్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 1,046 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నది.

2. బందరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 22,040 క్వింటాల్స్ బియ్యం లో ఈవారం 7924 క్వింటాల్స్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 14,116 క్వింటాల్స్ల బియ్యం మిగిలియున్నది.

3. కాకినాడ మార్కెటుకు: క్రిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 12,456 క్వింటాల్స్ బియ్యంలో ఈవారం 7,924 క్వింటాల్స్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 8,486 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నది.

4. తెనాలి మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈవారం దిగుమతులతో సహా ఉన్న 9,970 క్వింటాల్స్ బియ్యంలో 1800 క్వింటాల్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 8170 క్వింటాల్ బియ్యం మిగిలియున్నది.

5. చిక్కవోలు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 6,890 క్వింటాల్స్ బియ్యంలో ఈవారం 3643 క్వింటాల్స్ బియ్యం ఖర్చు కాగా వారాంతమునకు 4,247 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నది.

6. విజయవాడ మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 42,950 క్వింటాల్స్ బియ్యం, 6120 క్వింటాల్స్ కందులు, 1180 క్వింటాల్స్ మినుములు, 7745 క్వింటాల్స్ పెసలు, 2755 క్వింటాల్స్ శనగలలో ఈవారం 20,150 క్వింటాల్స్ బియ్యం, 1040 క్వింటాల్స్ కంధులు, 1300 క్వింటాల్స్ మినుములు, 1150 క్వింటాల్స్ పెసలు, 800 క్వింటాల్స్ శనగలు ఖర్చు కాగా వారాంతమునకు 13,800 క్వింటాల్ బియ్యం, 5100 క్వింటాల్ కందులు, 5880 క్వింటాల్స్ మినుములు, 6596 క్వింటాల్స్ పెసలు, 1955 క్వింటాల్స్ శనగలు మిగిలియున్నది.

7. జడ్చర్లనూడెం మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 4210 క్వింటాల్స్ పుగాకు, 860 క్వింటాల్స్ ఉలవలు, 167 క్వింటాల్స్ చింతపండు, 188 క్వింటాల్ కుంకుళ్ళలో ఈవారం 1200 క్వింటాల్స్ పుగాకు, 800 క్వింటాల్స్ ఉలవలు, 95 క్వింటాల్స్ చింతపండు, 52 క్వింటాల్స్ కుంకుళ్ళు ఖర్చు కాగా వారాంతమునకు 3010 క్వింటాల్స్ పుగాకు, 10 క్వింటాల్స్ ఉలవలు, 72 క్వింటాల్స్ చింతపండు 81 క్వింటాల్స్ కుంకుళ్ళు మిగిలియున్నవి.

8. గుంటూరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 10,164 క్వింటాల్ బియ్యం, 8802 క్వింటాల్స్ అపరాలు, 5400 క్వింటాల్స్ మిర్చి, 1610 క్వింటాల్స్ వెయ్యి, 870 క్వింటాల్స్ శనగలలో ఈ వారం 2400 క్వింటాల్స్ బియ్యం, 610 క్వింటాల్స్ అపరాలు, 2200 క్వింటాల్స్ మిర్చి, 840 క్వింటాల్స్ వెయ్యి, 780 క్వింటాల్ శనగలు ఖర్చు కాగా వారాంతమునకు 7364 క్వింటాల్స్ బియ్యం, 2692 క్వింటాల్స్ అపరాలు, 2200 క్వింటాల్స్ మిర్చి, 780 క్వింటాల్స్ వెయ్యి, 140 క్వింటాల్స్ శనగలు మిగిలియున్నవి.

9. వెంటనికి మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు, ఈవారపు దిగుమతులతో సహా ఉన్న 1812 క్వింటాల్స్ నిమ్మపండ్లలో ఈ వారం 1802 క్వింటాల్స్ నిమ్మపండ్లు ఖర్చు కాగా వారాంతమునకు 10 క్వింటాల్స్ నిమ్మపండ్లు మిగిలియున్నవి.

వెంటనికి మార్కెట్టులోని నిమ్మపండ్ల ధరలు: మొదటిరకం రు. 25-00 రెండవరకం రు. 18-00 మూడవరకం రు. 15-00 ఈవారం రు. 1-00 తగ్గినది.

జంగారెడ్డిగూడెం మార్కెట్టులో ధరలు: (1) పుగాకు - రు. 352; (2) ఉలవలు - రు. 86; (3) చింతపండు - రు. 65; (4) కుంకుళ్ళు - రు. 0 లు.

ధరల సమీక్ష: I ధాన్యం (మొదటిరకం) - గుంటూరులో పన్నాలు కొత్తది: రు. 1-00 తగ్గినవి.

రెండవరకం: కాకినాడలో అక్కుర్లు పాతది: రు. 1-31; గుడివాడలో అక్కుర్లు కొత్తది రు. 1-13 తగ్గినది.

మిల్లు బియ్యం: మొదటిరకం కాకినాడలో కంబళ్లు రు. 8.84 పెరిగినది. గుంటూరులో పన్నాలు కొత్తది 2 03, తెనాలిలో 19 పన్నాలు కొత్తది 1.82, భీమవరంలోలో పన్నాలిక్క కాటుకలు కొత్తది 1.85. తగ్గినవి.

రెండవరకం: చిక్కవోలులో కొత్తది 1.50 పెరిగినది. గుంటూరులో పునుపు పాతది రు 1. 85, కొత్తది రు 1.86 కాకినాడలో అక్కుర్లు పాతది రు 2.67 కొత్తది రు 1.03 తగ్గినవి.

కాకి: అమలాపురములో మూడవరకం 8-33 తగ్గినది.

పేరుపేరుగా కాయలు: గుంటూరులో రు 4-00 నందాలలో రు 3-75 కడపలో రు 3-70 చిత్తూరులో రు 1-30 అనంతపురంలో రు 1-00 విజయనగరంలో 2-30 ఆముదాల వలసలో 2-33 పెరిగినది తెనాలిలో రు 2-80 తగ్గినది.

పప్పు: నందాలలో రు 6-25 ఆదోనిలో రు 1-00 కడపలో రు 3-70 చిత్తూరులో రు 1-66 అనంతపురంలో రు 4-75 విజయనగరంలో రు 2-67 ఆముదాల వలసలో రు 8-34 పెరిగినది. విజయవాడలో 2-00 తగ్గినది.

నూనె: విజయవాడలో రు 5-00 గుంటూరు రు 3-00 నందాలలో 7-00 ఆదోనిలో రు 6-10 అనంతపురంలో రు 3-00 విజయనగరంలో 2-68 ఆముదాలవలసలో రు 8-34 పెరిగినది. తెనాలిలో రు 5, విశాఖపట్నంలో రు 10 తగ్గినది.

అపరాలు - కందులు: విజయవాడలో రు 1, గుంటూరులో రు 2, రాజమండ్రిలో రు 1 పెరిగినది. ఆముదాలవలసలో రు 3-22, పార్వతీపురంలో రు 2-20 తగ్గినది. మినుములు: విజయవాడలో రు 1 పెరిగినది. గుంటూరులో రు 5, రాజమండ్రిలో రు 4, ఆముదాలవలసలో రు 1-11 తగ్గినది పెసలు: పార్వతీపురంలో రు 1-11 పెరిగినది విజయవాడలో 1 తగ్గినది శనగలు: రాజమండ్రిలో రు 1 పెరిగినది గుంటూరులో రు 1-10 ఆముదాలవలసలో రు 1-89 తగ్గినది.

జీడిపప్పులు: అమెరికన్ మోరిలో రు 1-35 తగ్గినది. ఇండియన్ మోరిలో రు 1-35 తగ్గినది. బద్దలు: మోరిలో రు 1-45 తగ్గినది ముక్కలు: మోరిలో రు 2-10 తగ్గినది

పసుపుకొమ్ములు: కడపలో రు 6 లు తగ్గినది రుంపులు: కడపలో రు 2 లు తగ్గినది.

బెల్లం మొదటిరకం: అనకాపల్లిలో రు 6 లు, హిందూపురంలో రు 3 లు పెరిగినది రెండవరకం: అనకాపల్లిలో రు 6 లు పెరిగినది. మూడవరకం: అనకాపల్లిలో రు 1-40 తగ్గినది.

ఉల్లిపాయలు: హిందూపురంలో బళ్ళారికం రు 5-00 పెరిగినది. కాకినాడలో రు 5-00 తగ్గినది.

తొక్కలు: పచ్చివి: అనంతపురంలో రు 1-00 తగ్గినది.

మిర్చి: దేశవాళి: గుంటూరులో రు 60-00 తగ్గినది, కడపలో రు 20-00 తగ్గినది. జి. 2 రెండవరకం: గుంటూరులో రు 30-00 తగ్గినది.

కొబ్బరికాయలు: కొత్తది: పాలకొల్లులో రు 5 పెరిగినది. పాతది: పాలకొల్లులో రు 5 పెరిగినది.

నిమ్మపండ్లు: విజయవాడలో రు 1 తగ్గింది

పచ్చిమిరి: లావు: విజయవాడలో రు 8 తగ్గినది. సన్నం: విజయవాడలో రు 6, ఏలూరులో రు 10 తగ్గినది.

నూనె అధికోత్పత్తికి అంకాలేశ్వరలో కృషి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 2

గుజరాత్‌లోని అంకాలేశ్వర్ ఆయిల్ బావులనుండి రోజుకు సుమారు 500 టన్నులు ఎక్కువ ప్రమాదాలు లేకుండా తగ్గకుండా తోడటానికి ప్రయత్నం జరుగుతున్నది. ప్రస్తుతం 1000 టన్నులు తోడబడుతున్నది.

అంకాలేశ్వర్ నుండి ప్రస్తుతం కూడా యిలు బ్రాంచెల్, ఎస్సార్ మూడు కర్మాగారాలకు రోజుకు 1500 టన్నుల చమురు సప్లయి చేయబడుతున్నది.

అంకాలేశ్వర్ ఆయిల్ గనుల యాజమాన్యాన్ని నిర్వహిస్తున్న సహజ సూత్ర - వాయువుల కమీషన్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సప్లయి జరుగుతున్నది.

ఇప్పటికి ఈ బావులనుండి 3,42,882 టన్నులకు పైగా యిలు బ్రాంచెల్, ఎస్సార్ కంపెనీలకు సప్లయి చేయబడినది.

1958 - 59 కి కాలంలో ఈ బావులు కనుగొనబడ్డాయి. 1361 ఆగస్టు 15 వ తేదీన ఆయిల్ ఉత్పత్తి ఇక్కడ ప్రారంభం అయ్యింది.

ఆంధ్ర విద్యార్థులకు రెండు బహుమతులు

అంతర్విశ్వవిద్యాలయ పోటీలలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

అత్యవసర పరిస్థితుల పరిష్కారానికి వినిమయ సహకార సంఘాల ప్రాముఖ్యతపై జేడిచ్చట ముగిసిన అంతర్విశ్వవిద్యాలయ వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి శ్రీ ఆర్. ఎస్. ఛోడ్రియా అనే రాజస్థాన్ విద్యార్థికి, రెండవ బహుమతి ఢిల్లీ విద్యార్థి శ్రీయుతులు యస్. కె. సింగ్, పుస్కానియా విద్యార్థి కర్నగారలకు సరి సమానంగానూ అభించింది.

తృతీయ బహుమతిని నిర్మలేశ అలీఖాన్ విద్యార్థిని కుమారి హమీదా హుసేన్‌కు, ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి శ్రీ జగన్నాథ్‌కు యిచ్చారు.

శ్రీ జగన్నాథ్ తన బహుమతి మొత్తాన్ని రక్షణ నిధికి విరాళంగా సమర్పించాయ.

అరెస్టుచేయబడ్డనాయకులను వెంటనే విడుదలచేయాలి

సింగపూర్ అరెస్టులను ఖండిస్తూ పారిసన్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుని ప్రకటన

సింగపూర్, ఫిబ్రవరి 2

ప్రముఖ రాజకీయ నేతలు, కార్మిక నాయకులు పాత్రికేయులలో సహా మొత్తం 107 మందిని నేడు సింగపూర్ పోలీసులు అరెస్టుచేశారు.

ప్రజారక్షణ చట్టంక్రింద అరెస్టుచేయబడ్డ పార్టీ ప్రధాన కార్యదర్శి లిమ్‌చిన్ బియాంగ్, తదితరులను వెంటనే విడుదల చేయవలసిందిగా పారిసన్ సోషలిస్టు అధ్యక్షుడు డా॥ లీసేవా నేటి రాత్రి కోరాడు.

మలేషియాలో వలసవాదులు అవలంబించే దమననీతి చర్యలలో భాగంగా ఈ అరెస్టులను ఆయన వర్ణించాడు. కాని అది ఏవిధంగాను ప్రజల అంతిమ విజయాని, నివారించలేదు. ప్రజలకు సుఖంగాని, శాంతిగాని మలేషియాకు లేదు తద్వారా అగ్నిపర్వతపిరియాలోకి నడుచు; అనుమానం, ఉద్రిక్తతలను మాత్రమే మలేషియా సృష్టించగలదు.

త్వరలో సింగపూర్ ఎన్నికలు జరుగబోతున్నప్పుడు ఈ దమననీతి చర్యలు పరిపాలక పార్టీకి తోడ్పడగలవు.

1956 - 57 అల్లర్లు ఏవిధంగా అప్పటి లిమ్‌చాక్ ప్రభుత్వాన్ని పడగొట్టినవో ఈ అరెస్టులు కూడ అవిధంగానే నేటి ప్రభుత్వాన్ని ఓడించగలవు."

సింగపూర్ ఆర్థిక మంత్రి

కమ్యూనిస్టు ప్రమాదం అంతమయ్యే వరకు భద్రతా చర్యలు తీసుకొనబడుతూ ఉంటాయని కౌలాలంపూర్ నుండి తిరిగి వచ్చిన సింగపూర్ ఆర్థిక మంత్రి డా॥ టాన్ గోంగ్ హ్వా నేటి సాయంకాలం పత్రికలవారితో అన్నారు.

ఈ అరెస్టులు మలేషియా సమాఖ్య ఏర్పడుటకు ఏవిధంగాను ప్రతిబంధకం కావు అరెస్టులు అవసరం కూడ

"పారిసన్ సోషలిస్టు పార్టీ మెజారిటీ సభ్యులను 13 మందిని అరెస్టు చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వ వర్గాలు అన్నారు.

కమ్యూనిస్టులమీద ప్రభుత్వ ఆరోపణలు

అధికారాన్ని హస్తగతం చేసుకోజేయడానికి "విధ్వంసకుటన ఎత్తుగడలను" సింగపూర్‌లో కమ్యూనిస్టులు అవలంబిస్తున్నారని సింగపూర్, మలయా ప్రభుత్వాలు నేడు ఒక ప్రకటనలో తెలిపినవి.

మలయాపార్టీ ద్వారా కమ్యూనిస్టు కార్యకలాపాలు గణనీయ క్షీణత పొందాయి.

కమ్యూనిస్టు సంస్థలకు చెందిన 100 మంది కార్యకర్తలను అరెస్టు చేసినట్టుకూడ ఆ ప్రకటనలో ఉంది

విధ్వంసకుటన వ్యూహాన్ని నడిపేందుకు పారిసన్ సోషలిస్టుపార్టిని కమ్యూనిస్టులు స్థాపించారనికూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పారిసన్ సోషలిస్టు ప్రధాన కార్యదర్శి లిమ్‌చిన్‌కియాంగ్, సయిద్ జవారి బూనీ విషయాలను అజమాయిషి బూనీ విప్లవం కాలాను రోజుల క్రితం జరగబోతుందనగా సింగపూర్‌లో కలుసుకున్నారని కూడ ఆ ప్రకటన తెలిపింది. వీరు అనుభవంలో కమ్యూనిస్టులని కూడ ఆ ప్రకటన తెలుపుతూంది.

సింగపూర్ కమ్యూనిస్టు నాయకులు

పోలీసుల బారినుండి తప్పుకున్నవైనం

సింగపూర్, ఫిబ్రవరి 8

ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు 18 మంది పోలీసులనుండి తప్పించుకొన్నారని సింగపూర్ ప్రధానమంత్రి లీకువాన్ ప్యూ నేడన్నారు.

"బహుశః వారు సింగపూర్ లోగాని, లేక ఆ ప్రాంతంలోగాని ఉన్నారు. సింగపూర్ ప్రభుత్వానికి సంబంధించిన దేశీ ఈ భద్రతా ఆజ్ఞలతీసుకొనబడేవి వారు. దురదృష్టవశాత్తు అనేక కారణాల మూలంగా బ్రిటిష్, మలయా, సింగపూర్ ప్రభుత్వాల అంగీకార ఫలితంగా ఈ అరెస్టులు చేయవలసి వచ్చింది."

"పారిసన్ సోషలిస్టుపార్టిని నిషేధించే సమస్యలేదు అని కూడ ఆయన అన్నారు.

వెంకటేశ్వర యూనివర్శిటీ గౌరవ బిరుదులు

తిరుపతి, ఫిబ్రవరి 8

కేంద్రమంత్రి డాక్టర్ బి. గోపాల రెడ్డికి, మాజీ రాష్ట్రమంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుకు వేంకటేశ్వర యూనివర్శిటీ నిన్న డాక్టర్ బిరుదు ప్రదానం చేసింది. స్నాతకోత్సవ సభల సందర్భంలో ఈ బిరుదులిచ్చారు.

యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ నిజేది కలో అనంతపురం, నెల్లూరు కాలేజీలలో సాయంత్రం తరగతులు ప్రారంభింపబడ్డాయని చెప్పారు.

యూనివర్శిటీ భవనాల నిర్మాణం సాగుతున్నదని, దీనికై టేటాయించిన రెండుకోట్ల రూపాయలలో ఒకకోటి రూపాయలు ఖర్చు అయినదని అన్నారు.

"దురాక్రమణలక్ష్యాలు మనదేశానికి లేవు"

హైదరాబాద్ సభలో కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 2

హైదరాబాద్ నగర కాంగ్రెసు కమిటీ వారిక్కడ జేడేర్వాటుచేసిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య గారు భారతదేశం యేవో దురాక్రమణ పూరిత లక్ష్యాలతో గాక కేవలం ఆత్మరక్షణకోసమే తన బలాన్ని పెంచుకుంటున్నదని వివరించారు. మన ఉత్తర సరిహద్దుల్లో చైనా యుద్ధ విరమణ చేసి సంతమా తానే మనం ప్రమత్తులుగా వుండటం పనికిరాదని అన్నారు.

వాస్తవంగా భారతదేశంతో తగాదా పడకలసిన అవసరం చైనావారికేమీ లేదంటూ, ఆదేశంలో మనకుగల ఉత్తరాది 2,400 మైళ్ళ సరిహద్దు అనేక ఒడంబడికల ద్వారా నిర్ణయమయ్యేవుందన్నారు.

అయినా, మనదేశం బాగా లేనంత తీవ్ర వివాదం పరిష్కారానికి శాంతియుత సంప్రదింపులకే యిష్టపడింది. కాని వారు దురాక్రమణకు తలపడ్డారన్నారు.

భారతదేశం చైనా కొలంటే కీడు మనలేదట్టుకోలేనా, ఆదేశ ప్రజారిపబ్లిక్‌ను ప్రపథమంగా గుర్తించినదీ, టిబెట్ పై వారి సార్వభౌమాధిపత్యాన్ని గుర్తించినదీ, బాండుంగ్ మహాసభలో వారికి స్థానం కల్పించినదీ మనమేనన్నారు.

తమకంతగా మేలు చేసిన మనకు నష్టమైన దోషానికి వారుతలపడటానికి వారికి మనదేశ పురోభివృద్ధిపట్ల అసూయ, ఆసియా - ఆఫ్రికా దేశాలలో తమ నాయకత్వ స్థానాన్ని యేర్పాటు చేసుకోవాలనే పేరాశతప్ప మరే కారణము వుండజాలదన్నారు.

పశ్చిమ రాజ్యాలవారు మనకు అయుధాలివ్వడానికి సిద్ధపడటంతోనూ, భారత కమ్యూనిస్టులు చైనా దురాక్రమణను నిర్వర్తించడం ఖండించడంతోనూ, సోవియట్ వారు మన కిస్తామన్న మిగ్ విమానాల గురించిన వాగ్దానాన్ని పూర్తిగా అమలుజరప నిశ్చయించడంతోనూ వారి అంచనాలన్నీ తల్లకిందులయిన కన్నారాయన.

మనదేశ క్షణక్షణ పరిస్థితి హెచ్చుతగ్గుల పరిశీలించడంతో బాటు దేశంలోని పందుమాంసదేశపట్టుగూడా తగు జాగ్రత్త పడాల్సివుందని ఆయన హెచ్చరించారు, అలాంటివారివలో మనమధ్య లేకుండేటి, "మేము యీ సామరస్యం యిక్కడ చేస్తున్న ప్రయత్నం రాత్రి పరిశీలిస్తూ వెంగ్ రేడియోలో యెలా ప్రసారమౌతున్నది"ని ప్రశ్నించారు.

శాంతి కాలానికి తప్ప యుద్ధకాలంలో ప్రధాని నెహ్రూ పనికిరారని కొందరి వాదనలు ఆయన నిరాకరిస్తూ, ఆయన "యుద్ధ పురుషుడ"ని అభివర్ణించారు.

సరిహద్దు వివాదంలో పరిష్కారానికి కొలంబో రాజ్యాలు చేసిన సూచనలు సంప్రదింపులకు మార్గాన్ని సుగమం చేస్తున్నవని, నెహ్రూ సెప్టెంబర్ 8వ తేదీ లేఖకు ప్రధానమంత్రి యోచాలాయి జవాబు కోర్కెకు యీ సూచనలు చాలా సన్నిహితంగా వున్నవనీ, కాంగ్రెసువాదులు యీ విషయాలన్నింటిని ప్రజలలో విస్తృతంగా ప్రచారంలో పెట్టాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

కాలింపాంగ్‌లో పాఠశాలపై చైనా ఆరోపణలు

నిరాధారమని భారత ప్రభుత్వం స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

కాలింపాంగ్‌లోని యంగ్ హుసాబా పాఠశాల ఆస్థిని ఛాంగ్ కై షేక్ ముఠా వ్యక్తులకిచ్చి వేసినట్లు భారతప్రభుత్వంపై చైనా చేసిన ఆరోపణలు నిరాధారమని నేడు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

భారత ప్రభుత్వం ఇందుకు సంబంధించిన వాస్తవ వివరాలను చైనాకు స్పష్టంగా తెలియజేసినప్పటికీ, చైనా ప్రభుత్వం నిరంతరం ఈ ఆరోపణలు చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం తన విచారం ప్రకటించింది.

ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వ విదేశాంగశాఖ నేడొక పత్రికా ప్రకటన చేస్తూ, కాలింపాంగ్‌లోని చైనీయులు రెండు పాఠశాలలను నడుపుతున్నారనీ, అందులో ఒకటి స్థానిక చైనీయుల విరాళాలతో గత 20 యేండ్లక్రిందటి నడపబడుతోందని వివరించారు.

ఈ పాఠశాల నిర్వహణ విషయంలో కలకత్తాలోని చైనా దౌత్యప్రతినిధిగాని లేదా కాలింపాంగ్‌లోని చైనా వాణిజ్య సంస్థగాని జోక్యం చేసుకోవటం తగదని, అంచేత ఈ పాఠశాల నిర్వహణ విషయం యాదృచ్ఛికంగా స్థానికంగా వున్న చైనీయులే నిర్ణయించుకోవలసి యున్నదని భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి లేఖద్వారా తెలియజేసింది.

"అంతిమవిజయం భారతదేశానిదే"

రాష్ట్రపతి విందులో గ్రీస్ రాజు పాల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

నిన్న ఇక్కడకు వచ్చిన గ్రీస్ పాలకుడు పాల్ రాజు, రాష్ట్రపతి శ్రీరాధాకృష్ణన్ సందర్శించిన సందర్భం వారు ఉభయులూ భారత గ్రీస్ దేశాల సాంప్రదాయక సంబంధాలు మున్ముందు మరింత బలపడగలవని ఆశాభావం వెల్లడించారు.

నిన్న సాయంత్రం యిక్కడకు చేరిన పాల్ రాజు వెంటనే ఒక ప్రకటన చేస్తూ, భారతదేశం చైనా దురాక్రమణను ప్రతిఘటించి తీసుకున్న తమ దేశ ప్రజల ప్రకంపనా పూర్వక దృక్పథాన్ని గమనించారని, హర్షించారనీ, వీరమోదులతోనూ, స్వతంత్రతాపులతోనూ కాపాడబడుతూ, వ్యాప్తంగా సంతులనస్సున్న భారతదేశానికే తుది విజయం తథ్యమని తమ విశ్వాసమని ప్రకటించారు.

రాష్ట్రపతి భవనంలో జరిగినవిందులో గ్రీస్ రాజుతోబాటు ఆయన బృందం వారూ, భారత ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్, శ్రీమతి ఇందిరా గాంధీ, మరి అశేషమందివున్నత దౌత్యాధికారులు పాల్గొన్నారు.

విందు సందర్భంలో భారత రాష్ట్రపతి పాల్ రాజుకు ఆయన భార్యకు శుభాకాంక్షలు తెలుపుతూ భారతి గ్రీసు దేశాల చిరకాల మైత్రి పూర్వక సంబంధాలను ప్రస్తావించారు. వారి భారత సందర్శనతో వాణిజ్య వైజ్ఞానికరంగాల్లో సంబంధాలు కూడా పెంపొందగలవని ఆశాభావాన్ని వెల్లడించారు.

పాల్ రాజు సమాధానం చెబుతూ భారతీయ నాగరికతతో ప్రభావితంగాని ప్రపంచ దేశాలంటూలేవని, గ్రీస్-భారత నాగరికతలు పరస్పరం ఆశే విధాలుగా సమ్మిళిత పొందినవని అన్నారు.

మన పౌరరక్షణ అవసరాలపై బ్రిటిష్ నిపుణుని నివేదిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

బ్రిటిష్ పౌరరక్షణశాఖ వున్నతోద్యోగి యస్. యస్. యిర్విన్ మన దేశంలో మూడువారాలుగా పర్యటన జరిపి, మన దేశపు పౌరరక్షణ అవసరాలపై ఒక నివేదికను రూపొందించి భారత ప్రభుత్వానికి నేడు అందించారు.

ఆయన మన దేశంలో వున్న 8 వారాల్లోనూ కొన్ని పెద్దపెద్ద పట్టణాలను, హోంగార్డు రక్షణ యేర్పాట్లను పరిశీలించారు. హోంశాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని, మన దేశరక్షణ దళాల అధినాయకులను కూడా ఆయన సందర్శించారు.

శ్రీ యిర్విన్ యీరాత్రి లండన్ వెళ్లిపోతున్నారు.

పంపిన అనేక లేఖలలో స్పష్టంగా చెప్పినట్లు ఈ ప్రకటన వివరించింది.

ఈ సమస్య స్థానికంగా పరిష్కరించబడదని, అంచేత స్థానిక భారతోద్యోగులకు, ఛాంగ్-కై-షేక్ ముఠా వ్యక్తులని పిలవబడే వారికిమధ్య పొత్తు జరిగిందని చైనా చేసే ఆరోపణలు పూర్తిగా అసమంజసమేగాక నిరాధారమనికూడా ఈ ప్రకటన విశదం చేసింది.

"అంతిమవిజయం భారతదేశానిదే"

రాష్ట్రపతి విందులో గ్రీస్ రాజు పాల్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2

నిన్న ఇక్కడకు వచ్చిన గ్రీస్ పాలకుడు పాల్ రాజు, రాష్ట్రపతి శ్రీరాధాకృష్ణన్ సందర్శించిన సందర్భం వారు ఉభయులూ భారత గ్రీస్ దేశాల సాంప్రదాయక సంబంధాలు మున్ముందు మరింత బలపడగలవని ఆశాభావం వెల్లడించారు.

నిన్న సాయంత్రం యిక్కడకు చేరిన పాల్ రాజు వెంటనే ఒక ప్రకటన చేస్తూ, భారతదేశం చైనా దురాక్రమణను ప్రతిఘటించి తీసుకున్న తమ దేశ ప్రజల ప్రకంపనా పూర్వక దృక్పథాన్ని గమనించారని, హర్షించారన